# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 200 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | మంగళవారం 09 సెప్టెంబర్ 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 200 09-09-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-


## వైసిపి ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రావాలి : స్పీకర్ అయ్యన్న



అనకాపల్లి సెప్టెంబర్ 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

వైసిపి ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రావాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు సూచించారు. సోమవారం అనకాపల్లిలో స్పీకర్ అయ్యన్న మాట్లాడుతూ అసెంబ్లీలో అందరు ఎమ్మెల్యేలలాగే మాట్లాడేందుకు వైసిపి ఎమ్మెల్యేలకు కూడా సమయం ఇస్తామని అన్నారు. అన్ని సమస్యలపై చర్చించేందుకు సమయం ఇస్తామని, వైసిపి ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రావాలి అని స్పష్టం చేశారు.



## నేడు ఉపరాష్ట్రపతి ఎన్నిక

### ప్రతిపక్ష ఎంపీలకు మాక్ పోలింగ్

**ఉప రాష్ట్రపతి ఓటింగ్ ఏజెంట్లుగా రామ్మోహన్ నాయుడు, కిరణ్ రిజిజు, శ్రీకాంత్ షిండే**

న్యూఢిల్లీ సెప్టెంబర్ 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

భారత ఉపరాష్ట్రపతి ఎన్నికకు రేపు (మంగళవారం) పోలింగ్ జరగనుంది. ఇందులో భాగంగా నేడు (సోమవారం) ప్రతిపక్ష ఎంపీలకు మాక్ పోలింగ్ నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 9న జరిగే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేసే విధానంపై సోమవారం ప్రతిపక్ష ఎంపీలకు వివరించనున్నారు. ఆ తర్వాత సోమవారం మధ్యాహ్నం 2.30 గంటలకు సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లో 'మాక్ పోల్' నిర్వహిస్తారు. రాత్రి 7.30 గంటలకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రతిపక్ష ఎంపీలకు విందు ఇవ్వనున్నారు. సెప్టెంబర్ 9న జరిగే ఎన్నికల్లో అధికార ఎన్డీఏ అభ్యర్థి సిపి రాధాకృష్ణన్, ఇండియా బ్లాక్ ఉమ్మడి ప్రతిపక్ష అభ్యర్థి బి. సుదర్శన్ రెడ్డి మధ్య ప్రత్యక్ష పోటీ జరగనుంది. ఉపరాష్ట్రపతి ఎన్నికకు రిటర్నింగ్ అధికారిగా ఉన్న రాజ్యసభ సెక్రెటరీ జనరల్ పిసి మోడీ మాట్లాడుతూ మంగళవారం పార్లమెంట్ హౌస్‌లోని వసుధలోని రూమ్ నెంబర్ ఎఫ్-101లో పోలింగ్ జరుగుతుందని తెలిపారు. సెప్టెంబర్ 9న ఉదయం 10 గంటలకు పోలింగ్ ప్రారంభమై సాయంత్రం 5 గంటలకు ముగుస్తుంది. "ఓట్ల లెక్కింపు అదే రోజు సాయంత్రం 6 గంటలకు ప్రారంభమవుతుంది. ఆ తరువాత వెంటనే ఫలితం ప్రకటిస్తారు" అని రాజ్యసభ సెక్రెటేరియట్

- తరువాయి 2లో..

## రాష్ట్రానికి సమృద్ధిగా..

# యూరియా సరఫరా

- ఏపీలో 80 వేల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు
- యూరియా సరఫరాపై కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో ఫోన్లో మాట్లాడిన సీఎం
- కాకినాడ పోర్టుకు వచ్చిన నౌకలో 7 రేక్ ల యూరియా కేటాయింపు
- రబీ సీజన్ కు కూడా ముందస్తు ప్రణాళిక చేయాలన్న ముఖ్యమంత్రి
- యూరియా సరఫరా,ఉల్లి కొనుగోళ్లు, తురకపాలెం గ్రామంలో ఆరోగ్య పరిస్థితులపై, ఆర్టీజీఎస్ నుంచి సీఎం చంద్రబాబు సమీక్ష
- సీఎం కృషితో 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా అదనపు కేటాయింపు
- రాష్ట్రంలో యూరియా సరఫరాపై జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ అధికారులతోనూ సీఎం టెలికాన్ఫరెన్సు.
- యూరియాతో పాటు వివిధ అంశాలపై మొత్తం 5 గంటల పాటు అధికారులతో సమీక్షించిన ముఖ్యమంత్రి

అమరావతి సెప్టెంబర్ 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ప్రభుత్వం అందించే పౌర సేవలపై సంతృప్త స్థాయిపై ప్రతీ వారం సమీక్ష చేస్తానన్న సీఎం అమరావతి, సెప్టెంబరు 8: రాష్ట్రంలో ప్రస్తుతం 80,503 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అన్ని జిల్లాల్లోనూ ఎరువులు సమృద్ధిగా సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. పంపిణీలో ఎక్కడా సమస్య రాకుండా చూడాలని అధికారులకు సీఎం సూచనలు జారీ చేశారు. సోమవారం ఆర్టీజీఎస్ నుంచి రాష్ట్రంలో ఎరువుల సరఫరా, ఉల్లి కొనుగోళు ,, తురకపాలెం గ్రామంలో ఆరోగ్య పరిస్థితులు, కాఫీ పంటలకు సోకిన తెగులు తదితర అంశాలపై సుదీర్ఘంగా మూడు గంటలపాటు అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో రైతులకు ఎక్కడా యూరియా సమస్య తలెత్తకుండా

- తరువాయి 2లో..



## హాకీ ఆసియా కప్‌లో

# భారత్ జయభేరి..



**అభినందించిన తెలుగు రాష్ట్రాలు**

**ఆసియా కప్ 2025 ఫైనల్లో భారత్ ఘన విజయం**

**దక్షిణ కొరియాపై 4-1 తేడాతో గెలుపొందిన టీమిండియా**

**ఎనిమిదేళ్ల తర్వాత మళ్లీ ఆసియా కప్ టైటిల్ కైవసం**

**2026 హాకీ ప్రపంచకప్‌కు అర్హత సాధించిన భారత్**

**భారత జట్టును అభినందించిన సీఎంలు రేవంత్, చంద్రబాబు, మాజీ సీఎం జగన్**

అమరావతి సెప్టెంబర్ 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

భారత పురుషుల హాకీ జట్టు అద్భుత ప్రదర్శనతో ఆసియా కప్‌ను కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. బిహార్‌లోని రాజ్‌గిర్‌లో ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ దక్షిణ కొరియాపై 4-1 గోల్స్ తేడాతో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించి విజేతగా నిలిచింది. ఈ విజయంతో ఎనిమిదేళ్ల నిరీక్షణకు తెరదించుతూ ఆసియా ఛాంపియన్‌గా నిలవడమే కాకుండా, 2026లో జరగనున్న ఎఫ్ఐహెచ్ ప్రపంచకప్‌కు

- తరువాయి 2లో..

## పరిశ్రమలను రప్పించేందుకే మెరుగైన ప్రోత్సాహకాలు



**విశాఖ అభివృద్ధికి రూ.553 కోట్లతో నూతన ప్రాజెక్ట్**

**ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో జీవీఎంసీ-ఐఎఫ్‌సీ మధ్య కుదిరిన ఒప్పందం**

**దేశంలో ఐఎఫ్‌సీ రుణం పొందిన తొలి కార్పొరేషన్‌గా జీవీఎంసీ రికార్డ్**

అమరావతి, సెప్టెంబర్ 8:లి విశాఖ నగరాభివృద్ధి కోసం అంతర్జాతీయ ఆర్థిక సంస్థ (IFC) నుంచి విశాఖపట్నం మహానగర పాలక సంస్థ (GVMC)

- తరువాయి 2లో..



## ఉప రాష్ట్రపతి ఎన్నికలో

# ఓటింగ్‌కు దూరంగా బీఆర్ఎస్

**రైతుల సమస్యలపై నిరసనగా ఈ నిర్ణయం**

**తెలంగాణలో యూరియా కొరతను పట్టించుకోవడం లేదని ఆరోపణ**

హైదరాబాద్ సెప్టెంబర్ 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

దేశవ్యాప్తంగా ఆసక్తి రేపుతున్న ఉపరాష్ట్రపతి ఎన్నికల పోలింగ్‌కు దూరంగా ఉండాలని బీఆర్ఎస్ సంచలన నిర్ణయం తీసుకుంది. తెలంగాణ రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేసింది. ఈరోజు ఢిల్లీలో మీడియా సమావేశంలో మాట్లాడిన బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు సురేశ్ రెడ్డి ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. పార్టీ అధినేత కేసీఆర్‌తో సుదీర్ఘంగా చర్చించిన తర్వాతే, అన్ని కోణాల్లో ఆలోచించి ఓటింగ్‌లో పాల్గొనకూడదని నిర్ణయానికి వచ్చినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలో రైతులు తీవ్ర సంక్షోభంలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా యూరియా కొరత రైతులను తీవ్రంగా

- తరువాయి 2లో..

## పరిశ్రమలను రప్పించేందుకే..

# మెరుగైన ప్రోత్సాహకాలు

**పెట్టుబడుల ఆకర్షణకే 99పైసలకే భూమి%% టిసిఎస్ ద్వారా 25వేల ఉద్యోగాలు**


**ట్రంప్ సుంకాల నేపథ్యంలో ప్రత్యామ్నాయ మార్కెట్లను వెదుక్కుంటాం**

**ప్రతీకార రాజకీయాలు చేయం... తప్పుచేస్తే నన్నయినా చంద్రబాబు వదలరు**

**ఇండియా టుడే కాంక్లేవ్ లో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్**

కోయంబత్తూరు: ఆంధ్రప్రదేశ్ కు చంద్రబాబు నాయుడు అనే బ్రాండ్ అంబాసిడర్ ఉన్నారు, ఆ బ్రాండ్ తోనే దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్, డాటా సెంటర్లు, ఐటి కంపెనీలు ఎపిలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయి, ఎపిలోని పరిశ్రమ అనుకూలమైన వాతావరణం కూడా పెద్దఎత్తున పరిశ్రమల రాకకు ప్రధాన కారణమని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్

- తరువాయి 2లో..



## ఊపిరితిత్తుల క్యాన్సర్‌పై

# కొత్త అస్త్రం...

### ఆశలు రేపుతున్న చైనా ఔషధం

**ప్రమాదకరమైన స్మాల్-సెల్ లంగ్ క్యాన్సర్‌కు సరికొత్త చికిత్స**

**చైనా పరిశోధకుల ఆధ్వర్యంలో SHR-4849 ఔషధంపై తొలి ప్రయోగాలు**

**దాదాపు 60 శాతం మందిలో వ్యాధిపై సానుకూల స్పందన**

**90 శాతానికి పైగా రోగులలో వ్యాధిని నియంత్రించినట్లు వెల్లడి**

**దుష్ప్రభావాలు కూడా తక్కువగానే ఉన్నట్టు తెలిపిన నిపుణులు**



ప్రమాదకరమైన ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో బాధపడుతున్న రోగులకు ఆశలు రేకెత్తించే ఓ కొత్త అధ్యయనం వెలుగులోకి వచ్చింది. అత్యంత వేగంగా వ్యాపించే స్మాల్-సెల్ లంగ్ క్యాన్సర్ (SCLC) చికిత్స కోసం చైనా పరిశోధకులు అభివృద్ధి చేసిన ఓ కొత్త యాంటీబాడీ ఔషధం తొలి దశ క్లినికల్ ట్రయల్స్‌లోనే అద్భుతమైన ఫలితాలను కనబరిచింది. ఈ వ్యాధికి పరిమిత చికిత్సా విధానాలు అందుబాటులో ఉన్న నేపథ్యంలో ఈ కొత్త ఆవిష్కరణ వైద్య ప్రపంచంలో సరికొత్త ఆశలను నింపుతోంది. చైనాలోని షాన్‌డాంగ్ ఫస్ట్ మెడికల్ యూనివర్సిటీకి చెందిన డాక్టర్ లిన్లిన్ వాంగ్ నేతృత్వంలోని బృందం ఈ పరిశోధన నిర్వహించింది. SHR-4849 (IDE849) అనే ఈ యాంటీబాడీ-డ్రగ్ కాంజుగేట్‌ను (ADC) మొత్తం 54 మంది రోగులపై ప్రయోగించారు. క్యాన్సర్ కణాలపై ఉండే డీఎల్ఎల్3 అనే ప్రొటీన్‌ను లక్ష్యంగా చేసుకుని ఈ ఔషధాన్ని రూపొందించారు. పరిశీలనకు

- తరువాయి 2లో..

## డ్వాక్రా మహిళలకే

# బతుకమ్మ చీరలు..

### ప్రభుత్వం కీలక నిర్ణయం

**'రేవంతన్న కానుక' పేరుతో బతుకమ్మ చీరల పంపిణీకి ఏర్పాట్లు**

హైదరాబాద్ సెప్టెంబర్ 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



బతుకమ్మ పండుగ సమీపిస్తున్న తరుణంలో తెలంగాణ ప్రభుత్వం చీరల పంపిణీపై కీలక నిర్ణయం తీసుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలిసారిగా అందిస్తున్న ఈ కానుక విషయంలో గత విధానానికి భిన్నంగా కొత్త నిబంధనలను అమలు చేయనుంది. ఈసారి 'అక్కా-చెల్లెళ్లకు మీ రేవంతన్న కానుక' పేరుతో కేవలం స్వయం సహాయక సంఘాల (డ్వాక్రా) సభ్యులకు మాత్రమే చీరలను పంపిణీ చేయాలని నిర్ణయించింది. అంతేకాకుండా, ఒక్కో సభ్యురాలికి ఒకటి చొప్పున కాకుండా రెండేసి చేనేత చీరలను అందించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ నెల 21 నుంచి రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ సంబరాలు ప్రారంభం

- తరువాయి 2లో..



## నా కొడుకు..

# రాజకీయాల్లోకి వస్తాడు

**: వైఎస్ షర్మిల సంచలన ప్రకటన**

**షర్మిలతో కలిసి కర్నూలు ఉల్లి మార్కెట్ పర్యటనలో రాజారెడ్డి**

**వైఎస్ఆర్ వర్ధంతి తర్వాత ఊపందుకున్న పొలిటికల్ ఎంట్రీ ఊహాగానాలు**

**షర్మిల అధికారిక ప్రకటనతో రాష్ట్ర రాజకీయాల్లో మొదలైన చర్చ**



వైఎస్ కుటుంబం నుంచి మూడో తరం రాజకీయ ప్రవేశంపై గత కొంతకాలంగా సాగుతున్న ఊహాగానాలకు తెరపడింది. తన కుమారుడు వైఎస్ రాజారెడ్డి కచ్చితంగా రాజకీయాల్లోకి వస్తాడని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల సంచలన ప్రకటన చేశారు. సరైన సమయం వచ్చినప్పుడు రాజారెడ్డి రాష్ట్ర రాజకీయాల్లో అడుగుపెడతాడని ఆమె ప్రకటించారు. ఈ ప్రకటనతో ఏపీ రాజకీయ వర్గాల్లో కొత్త చర్చ మొదలైంది. ఈరోజు తన తల్లి షర్మిలతో కలిసి రాజారెడ్డి కర్నూలు పర్యటనకు వెళ్లారు. పర్యటనకు ముందు హైదరాబాద్‌లోని నివాసంలో అమ్మమ్మ విజయమ్మ ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం కర్నూలు చేరుకుని, ఉల్లి మార్కెట్‌లో రైతులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగానే విలేకరులతో మాట్లాడుతూ షర్మిల

- తరువాయి 2లో..

## ఏపీలో ఐఏఎస్ అధికారులు బదిలీ




అమరావతి సెప్టెంబర్ 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఎపిలో పలువురు ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. టిటిడి ఈవోగా అనిల్‌కుమార్ సింఘాల్‌ను ప్రభుత్వం నియమించింది. గతంలోనూ అనిల్ టిటిడి ఈవోగా పనిచేశారు. ప్రస్తుత ఈవో శ్యామలరావును జీఏడీ ముఖ్య కార్యదర్శిగా బదిలీ చేశారు. రోడ్లు భవనాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కృష్ణబాబు, రెవెన్యూ, ఎక్సైజ్ ప్రన్సిపల్ సెక్రటరీగా ముఖేశ్‌కుమార్ మీనా, అటవీ, పర్యావరణశాఖ కార్యదర్శిగా కాంతిలాల్ దండే బదిలీ అయ్యారు. గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా అనంతరామ్, కుటుంబ సంక్షేమశాఖ కార్యదర్శిగా సౌరభ్ గౌర్ ఆంధ్రప్రదేశ్ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా ప్రవీణ్ కుమార్, పరిశ్రమలు, కార్మికశాఖ కమిషనర్‌గా శేషగిరిబాబు, రెవెన్యూ (ఎండోమెంట్) కార్యదర్శిగా హరి జవహర్‌లాల్ నియమితులయ్యారు. ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారుల బదిలీలపై ఎపి రాష్ట్ర ప్రభుత్వం

- తరువాయి 2లో..

## మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్‌ని కలిసిన కాపు సంక్షేమ సంఘం ప్రతినిధులు



**చింతలపూడి, సెప్టెంబర్ 8 (తెలుగురాష్ట్రం విలేకరి):** చింతలపూడి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్ పర్సన్ గా నియమితులైన చిదరాల దుర్గా పార్వతి మధుబాబు దంపతులను చింతలపూడి పట్టణ కాపు సంక్షేమ సంఘం నాయకులు కలిసి అభినందనలు తెలిపి కాపు సంఘం తరఫున ఘనంగా సత్కరించారు. చింతలపూడిలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గా కాపులకు ప్రాముఖ్యతను ఇచ్చిన ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్ట మహేష్ యాదవ్, చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ కి కాపు సంఘం ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే చీదరాల మధుబాబు దంపతులు రాజకీయంగా మరిన్ని ఉన్నతమైన పదవులు సంపాదించాలని అందరికీ అందుబాటులో ఉంటూ అందరినీ కూడగట్టుకుని ముందుకు సాగాలని కాపు సంఘం ప్రతినిధులు ఆకాంక్షించారు. చైర్ పర్సన్ కలిసిన వారిలో చింతలపూడి పట్టణ కాపు సంఘం గౌరవ సలహాదారులు కొత్తపూడి శేషగిరిరావు, కాపు సంఘం గౌరవ అధ్యక్షులు తోట శివ నాగరాజు (నాని), జాయింట్ సెక్రెటరీ తోట పూర్ణచంద్రరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్యాల శ్రీనివాస్ (చిన్ని), మంచనపల్లి రాఘవేంద్రరావు, దాసిరెడ్డి సురేష్, వనమాల శ్రీనివాస్, వేములపల్లి బ్రదర్స్, పలువురు కాపు నాయకులు పాల్గొన్నారు.

## వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్సీ అనంతబాబు

**ఏటపాక, సెప్టెంబర్ 8 (తెలుగురాష్ట్రం విలేఖరి):**



గోదావరి వరద ముంపు ప్రాంతాలను ఎమ్మెల్సీ అనంతబాబు, మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి పరిశీలించి ముంపు బాధితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వరదలు వల్ల నష్టపోయిన రైతులను పరామర్శించి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వరద బాధితులను ఆదుకోవడం లో కూటమి ప్రభుత్వం విఫలం అయ్యిందని బాధితులకు వెంటనే నష్ట పరిహారం అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపిటిసి గొంగడి వెంకట రామిరెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు కురినాల వెంకటేశ్వర్లు (బుజ్జి), వైఎస్ఆర్సిపి మండల నాయకులు గుండాల ఉపసర్పంచ్ తోట శశికుమార్, వైఎస్ఆర్సిపి మండల యువజన నాయకులు ముత్తి బోయిన రాము, మండల సోషల్ మీడియా మై సాక్షి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

**రాజవొమ్మంగి, సెప్టెంబర్ 8 (తెలుగురాష్ట్రం విలేఖరి):**



ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ఆదేశాల మేరకు వైద్య శాఖ అధికారులు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. లబ్బర్తి, లాగరాయి, కింద్ర గ్రామాల్లో కీళ్లనొప్పులు, జ్వరాలతో బాధపడుతున్న వారిని పరీక్షించారు. వారి రక్త నమూనాలను సేకరించి అవసరం అయితే మెరుగైన వైద్యం కోసం జిల్లా ఆసుపత్రికి తరలించాలని అడిషనల్ డిఎంహెచ్ఓ ఆదేశించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ లోత లక్ష్మణరావు, మండల టిడిపి అధ్యక్షులు, లబ్బర్తి ఎంపిటిసి గొల్లపూడి పెద్దిరాజు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిని మెరుగైన వైద్యం కోసం కాకినాడ, రాజమండ్రి, రంపచోడవరం ఆసుపత్రులకు రిఫర్ చేయమని, రాజవొమ్మంగి పిహెచ్సి కు అంబులెన్స్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సురేష్, శివ, తేజ, గంగరాజు, చిట్టి బాబు మరియు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచాయితీల అభివృద్ధి ప్రణాళికపై అవగాహన సదస్సు -ఎంపీడీవో అశోక్ కుమార్



**కోరుకొండ, సెప్టెంబర్ 8 (తెలుగురాష్ట్రం విలేఖరి):** పంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో బత్తిన అశోక్ కుమార్ తెలిపారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ఈనెల 10వ తేదీ మంగళవారం మధ్యాహ్నం రెండు గంటల నుండి ఐదు గంటల వరకు పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలపై మంగళవారం ఒక్క రోజు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అన్ని గ్రేడుల కార్యదర్శులు, సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా విచ్చేసి, 2.0 కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శిరీష దేవి



**రంపచోడవరం, సెప్టెంబర్ 8 (తెలుగురాష్ట్రం విలేఖరి):** రేషన్ కార్డుదారులకు నిత్యావసర సరుకులు పంపిణీలో లోపాలు లేకుండా పారదర్శకంగా అమలు చేయాలన్న ధ్యేయంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ ఎం. శిరీష దేవి అన్నారు. మండలంలోని స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద తహసీల్దార్ బాలాజీ అధ్యక్షతన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణి కార్యక్రమం సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఒకే రేషన్ ఒకే నేషన్ పేరుతో స్మార్ట్ కార్డులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా లబ్ధిదారులు ఎక్కడ ఏయే నిత్యావసర సరుకులు తీసుకున్నారో కూడా తెలుస్తుంద న్నారు. దీని ద్వారా పూర్తి పారదర్శకంగా లోపాలు లేకుండా డీలర్లు కూడా ఎలాంటి అక్రమాలు చేయకుండా ఉంటుందన్నారు. ప్రతీ లబ్ధిదారుడు లేదా వారి కుటుంబ సభ్యులు వేలిముద్ర ద్వారా మాత్రమే నిత్యావసర సరుకులు తీసుకునేందుకు అవకాశం ఉందన్నారు. అలాగే గతంలో మన నియోజకవర్గం లో తీసుకున్న 13400 చిన్న గ్యాస్ బండలు ఉన్న లబ్ధిదారులు ప్రస్తుతం పెద్ద గ్యాస్ బండలు తీసుకునే వెసలుబాటు కల్పించినట్లు తెలిపారు. వీరికి రూ. 2300/- లు సబ్సిడీ కూడా ప్రభుత్వం చెల్లించి 14.2 కేజీల గ్యాస్ బండలు తీసుకోవచ్చు అని తెలిపారు. అలాగే డివిజన్ వ్యాప్తంగా 186 మంది డీలర్లకు సంబంధిత మిషన్లు పంపిణీ చేశారు. లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా నేరుగా తనకు తెలియ జేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్టీ కమిషన్ మెంబర్ గొర్లె సునీత, బిజేపీ రాష్ట్ర కార్యదర్శి ఈరోజు స్వప్న కుమారి,మండలపార్టీ అధ్యక్షులు పెంటపాటి అనంత మోహన్, ఏ ఎమ్ సి వైస్ చైర్మన్ సలాది బాపిరాజు,సీతపల్లి గుడి చైర్మన్ బాపన్న దొర, కారం సింహాచలం, తెదేపా సీనియర్ నాయకులు అడబాల బాపిరాజు, మాజీ సర్పంచ్ నిరంజనీ దేవి, ఎంపిపీ బంధం శ్రీదేవి, జడ్పీటీసీ పండా వెంకటలక్ష్మి, ఎంపీటీసీలు ఉలవల లక్ష్మి, బాలకృష్ణ, అబ్బులు, జీసీ సీ డివిజన్ మేనేజర్ జయశ్రీ, మండల ప్రత్యేక అధికారి షరీఫ్, జనసేన నియోజకవర్గం ప్రతినిధి కుర్ల రాజశేఖరరెడ్డి, పి. శ్రీనివాసరావు, బీజేపీ నాయకులు విశ్వ రెడ్డి, అధిక సంఖ్యలో కూటమి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గూడెంలో ఎలాంటి అక్రమాలు జరగ లేదు



**తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 8 (తెలుగురాష్ట్రం విలేకరి):** ఇసుక మాఫియా అంటూ సోషల్ మీడియాలో ఒక ఛానల్ చేస్తున్న ప్రచారం అవాస్తవమని, తాడేపల్లిగూడెంలో ఎలాంటి అక్రమాలు జరగడం లేదని ఇసుక కాంట్రాక్టర్ కాళ్ల గోపికృష్ణ అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వివిధ నిర్మాణాల విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఇసుక అందుబాటులో ఉంచేందుకు శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అధికారుల ద్వారా ఇసుక నిల్వలు ఏర్పాటు చేశారని అన్నారు. ఈ ఇసుక కాంట్రాక్టు తీసుకున్న నాటి నుంచి ఇప్పటివరకు ఎలాంటి ఇసుక విక్రయాలు జరపలేదని తెలిపారు. ఈ కాంట్రాక్టు వల్ల ప్రస్తుతం నష్టాల్లో ఉన్నామని చెప్పారు. వాస్తవాలు తెలుసుకోకుండ విషప్రచారం చేయటం సరికాదని హితవు పలికారు. ఇలాంటి అనైతిక వార్తలు ప్రసారం చేసే వారిని మీడియాకు దూరంగా ఉంచాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు నీలపాల దినేష్ యాదవ్, మద్దాల మాణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇలా అయితే ఎలా?-పారిశుధ్య నిర్వహణలో లోపం



**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 8(తెలుగురాష్ట్రం ప్రతినిధి):** రాజమండ్రి 35 వార్డ్ పరిధిలో గల ప్రాంతాలలో గత నాలుగు రోజుల నుండి కూడా పారిశుధ్య పనులు జరగకపోవడంతో సమీప ప్రాంతవాసులు అసౌకర్యానికి గురవుతున్నారు. కాలువలలో చెత్త పేరుకుపోవడంతో ఎక్కడికి అక్కడ నిలువ ఉండిపోవడం దోమలు పెరగడం చుట్టుపక్కల ప్రాంతవాసులు అందరూ కూడా దుర్వాసన పీల్చలేక అస్వస్థతకు గురవుతున్నారు. గత మూడు రోజుల నుండి కంప్లైంట్ చేసిన అధికారులు సచివాలయ సిబ్బంది కనీసం మా ఫిర్యాదు పై చొరవ చూపక పోవడంతో పాటు చర్యలు తీసుకుపోవడంపై బాధను వ్యక్తం చేస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా కమిషనర్ చర్యలు తీసుకుని పనులు వేగవంతం చేయించవలసిందిగా పై అధికారులను కోరుతూ శివరామ్ మా పత్రిక కు లేక వ్రాశారు. పత్రికా లేదా మీడియా ద్వారా ఈ వార్త అధికారులకు చేరితే మాకు వెంటనే చర్యలు తీసుకొని పారిశుధ్య పనులు భగవంతుని చేస్తానని నమ్ముతున్నామని శివరామ్ అన్నారు.

## రేషన్ డీలర్ల మనోభావాలు దెబ్బతీశారు



**తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 8 (తెలుగురాష్ట్రం విలేకరి):** సోషల్ మీడియాలో అసత్య ఆరోపణలతో రేషన్ డీలర్ల మనోభావాలను దెబ్బ తీశారని రేషన్ డీలర్స్ అసోసియేషన్ ఆవేదన వ్యక్తం చేసింది. స్థానిక కిరాణా మర్చంట్స్ చాంబర్ కార్యాలయంలో సోమవారం చౌక డిపో డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ ప్రభుత్వం అనేక కఠిన నియమ నిబంధనలను రూపొందించిందని వాటిని నూరు శాతం పాటిస్తూ ప్రజలందరికీ చౌక డిపోల ద్వారా రేషన్ బియ్యం తో సహా సరుకులను సక్రమంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే కమిషన్ చౌక డిపోల నిర్వహణకు సరిపోవటం లేదని అయినప్పటికీ తాము నిబంధనల ప్రకారం సరుకులు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఎంతో నిజాయితీగా పని చేస్తున్న రేషన్ డీలర్ల పై అవాస్తవాలు ప్రచారం చేయడం పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. రేషన్ మాఫియా అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. తాడేపల్లిగూడెం నియోజవర్గంలో రేషన్ బియ్యం సంబంధించి ఎలాంటి అక్రమాలు జరగడంలేదని, నిజా నిజాలు తెలుసుకోకుండా అవాస్తవాలను ప్రచారం చేయవద్దని వారు కోరారు. ఈ సమావేశంలో చౌక డిపో డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెదపోలు వీర రాఘవులు, సంఘం తాడేపల్లిగూడెం మండల అధ్యక్షులు సిరం నాగార్జున, పెంటపాడు మండల అధ్యక్షులు దూలం తాతాజీ, తాడేపల్లిగూడెం ప్రధాన కార్యదర్శి పరిమి రామావతారం, పెంటపాడు మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణరావు, గంధం బాబు తదితరులు మాట్లాడారు.

## వాట్సాప్‌లో వచ్చే ఏపికె ఫైల్స్ ఓపెన్ చేయకండి-ఎస్సై పవన్ కుమార్

**పోలవరం, సెప్టెంబర్ 8 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** వాట్సాప్ గ్రూపుల ద్వారా ఏపికె అనే పేరుతో వచ్చే ఫైల్స్, ఎట్టి పరిస్థితుల్లో ఓపెన్ చేయరాదని, అవి సైబర్ నేరగాళ్ల పన్నాగమని, పోలవరం ఎస్సై పవన్ కుమార్ ప్రజలకు తెలిపారు. ఆధార్ ఏపికె, ఎస్.బి.ఐ ఏపికె, పీఎం ఏపీకే.. ఈ విధమైన పేర్లతో వచ్చే లింకులు ఎట్టి పరిస్థితుల్లో ఓపెన్ చేయరాదని, మీ ఫోన్లు హ్యాక్ గురి అవుతాయని హెచ్చరించారు. మీ డేటా సైబర్ నేరగాళ్లకు చేరుతుందని, బంధుమిత్రులు నుండి కూడా ఇటువంటి ఫైల్స్ వచ్చినప్పుడు ఓపెన్ చేయరాదని తెలిపారు.




## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం



**చింతూరు, సెప్టెంబర్ 8(తెలుగురాష్ట్రం ప్రతినిధి):** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. రత్న మాణిక్యం తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అందరికీ విద్య అనే భావనను పెంపొందించడంతో పాటు ఇది అందరి ప్రాథమిక హక్కు అని చాటి చెప్పడం ఈరోజు ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. వ్యక్తులు సమాజాభివృద్ధిలో అక్షరాస్యత పాత్ర ప్రముఖమైనదన్నారు. స్థిరమైన అభివృద్ధికి అధిక అక్షరాస్యత అవసరమన్నారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 8న అక్షరాస్యత దినోత్సవం జరుపుకోవడం ద్వారా అక్షరాస్యత ప్రాముఖ్యతను, దాని ప్రగతిని ఎదురయ్యే సవాళ్లను గుర్తు చేసేటట్లువుతుందన్నారు.కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ముల్లి శేఖర్ మాట్లాడుతూ అక్షరాస్యత అనేది వ్యక్తులు తమ హక్కులను పొందేందుకు, సమాజంలో అర్థవంతంగా పాల్గొనడానికి, సామాజిక, ఆర్థిక సవాళ్లను అధిగమించడానికి మరియు శాంతియుత ప్రపంచానికి దోహదపడటానికి వీలు కల్పిస్తుందన్నారు.ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ జి. సాయికుమార్ అక్షరాస్యతను ఉద్దేశించి 2025 సం// థీమ్ " డిజిటల్ యుగంలో అక్షరాస్యతను మరింతగా ప్రోత్సహించడం"అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు జి. వెంకట్రావు, ఎస్. అప్పనమ్మ, కె. శకుంతల, కె. శైలజ, ఎమ్. నాగ మోహన్ రావు, ఆర్. మౌనిక, బి. శ్రీనివాసరావు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## యూరియా బ్లాక్ మార్కెట్‌ను నియంత్రించాలి

**జీలుగుమిల్లి, సెప్టెంబర్ 8 (తెలుగురాష్ట్రం విలేఖరి):**



కామయ్యపాలెం గ్రామంలో మాజి సీఎం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అన్నదాత పోరు కార్యక్రమం సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ చందా ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతులు పడుతున్న ఇబ్బందులు గురించి తెలియజేశారు. యూరియా సహా రైతులకు అవసరమైన ఎరువులు వెంటనే పంపిణీ చేయాలని బ్లాక్ మార్కెట్ ను నియంత్రించాలని ఏరువులను పక్కదోవ పట్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని ఉచిత పంటల భీమాను పునరుద్ధరించి అందరికీ వర్తింప చేయాలని వర్షాల కారణంగా దెబ్బతిన్న ప్రాంతాల రైతులకు వెంటనే ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ సమాచార హక్కు చట్టం కార్యదర్శి తగరం రాంబాబు గ్రామ ప్రెసిడెంట్ బోడిక భోగేశ్వర రావు, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ ఉప్పల రాంపండు, వైస్ ప్రెసిడెంట్ దొడ్డకుల జగదీష్, మరియు మండల నాయకులు బొంతు వెంకటరావు, ఆకుల రవి, గుర్రాల సుధాకర్, కట్టురి కృష్ణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్- సూపర్ హిట్ సభకు పెద్ద ఎత్తున రావాలి



**కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 8 (తెలుగురాష్ట్రం విలేఖరి):** నియోజకవర్గ పరిధిలోని కుందుర్పిలో టిడిపి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పార్టీ అబ్జర్వర్ కిమిడి నాగార్జున, కుందుర్పి మండలం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ధర్మతేజ పాల్గొన్నారు. అనంతపురం జిల్లా కేంద్రంలో ఈ నెల 10న జరగబోవు ముఖ్యమంత్రి చంద్రబాబు బహిరంగ సభ కోసం కుందుర్పి మండల కేంద్రంలో పార్టీ నాయకులతో సమావేశం ఏర్పరిచి పార్టీ అబ్జర్వర్ కిమిడి నాగార్జున మాట్లాడుతూ సూపర్ సిక్స్- సూపర్ హిట్ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఎందుకంటే సూపర్ సిక్స్ పథకాలను వచ్చినా ఏడాదిలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగింది. అన్నదాత సుఖీభవ, అన్నా క్యాంటీన్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఫ్రీ గ్యాస్ సిలిండర్, 4000 పెన్షన్ పెంపు చేయటం జరిగింది. అభివృద్ధి పనులు చూసి స్వచ్ఛందంగా ప్రజల సభకు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. మండల పార్టీ కన్వీనర్ ధనుంజయ మాట్లాడుతూ మండలంలో ప్రతి గ్రామంలో టిడిపి కార్యకర్తలు, నాయకులు స్వచ్ఛందంగా తరలివచ్చి సూపర్ సిక్స్- సూపర్ హిట్ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభ కోసం విస్తృతమైన ఏర్పాట్లు

## -జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్

**అనంతపురం, సెప్టెంబర్ 08 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొనే సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభ కోసం విస్తృతమైన ఏర్పాట్లు చేపట్టడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి అనంతపురం జిల్లా పర్యటన నేపథ్యంలో సోమవారం నగరంలోని అనంతపురం - బెంగుళూరు జాతీయ రహదారిలో టాటా మోటార్స్ ఎదురుగానున్న స్థలంలో ఏర్పాటు చేస్తున్న రెండు హెలిప్యాడ్ లలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, సీఎం సెక్యూరిటీ అధికారులు తదితరులు పరిశీలించారు. అనంతరం శ్రీనగర్ కాలనీలో ఉన్న జిఎంఆర్ గ్రౌండ్స్ వద్ద నిర్వహించే సూపర్ సిక్స్ - సూపర్ హిట్ బహిరంగ సభ ఏర్పాట్లను ఎమ్మెల్సీ, ముఖ్యమంత్రి పర్యటన కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ, జిల్లా కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్, సీఎం సెక్యూరిటీ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , పలువురు మంత్రులు, శాసన మండలి,శాసన సభ్యులు, డైరెక్టర్లు, తదితర ప్రజా ప్రతినిధులు ఈనెల 10వ తేదీన నగరంలో నిర్వహించే సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభలో పాల్గొనేందుకు వస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీతో కలిసి ముందస్తు ఏర్పాట్ల, సెక్యూరిటీ పరిశీలన చేస్తున్నామన్నారు. హెలిప్యాడ్, ప్రధాన వేదిక, ముఖ్యమంత్రి వెళ్లే రూట్లను పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం కోసం



చాలా విస్తృతమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఇందుకు సంబంధించి మూమెంట్ ప్లాన్, ట్రాఫిక్, అనంతపురం నగర ప్రజలకు ఇవ్వాల్సిన సూచనలు రేపు ఇస్తామన్నారు. జిల్లా ఎస్పీ తో పాటు తాను ఒక ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ఎవరికీ ఇబ్బంది లేకుండా సజావుగా, ప్రశాంతంగా జరిగేలా అన్ని రకాల ఏర్పాట్లు జిల్లా యంత్రాంగం నుంచి చేయడం జరిగిందని పేర్కొన్నారు. పోలీస్ నుంచి డిజీ వస్తున్నారని, వివిధ ఐపీఎస్ అధికారులు, సీనియర్ అధికారులు అందరూ సెక్యూరిటీ ప్రణాళికను తయారు చేయడం జరిగిందన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న ప్రజలు సురక్షితంగా ఇక్కడికి చేరుకోవడం, కార్యక్రమాన్ని చూసుకొని వారు సురక్షితంగా తిరిగి వెళ్లాలన్నారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా జిల్లా యంత్రాంగం, పోలీస్ యంత్రాంగం సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమం నిర్వహించే రోజు చుట్టుపక్కల ఉన్న ప్రజలు పోలీసు వారు ఇస్తున్న ట్రాఫిక్ మూమెంట్, డైవర్షన్ ప్లాన్ ని ఒకసారి గమనించాలని, దాని ప్రకారం ప్రణాళిక వేసుకోవాలన్నారు. జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్ నంబర్, పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ కూడా ఇస్తామని, ఎవరు ఎక్కడైనా ఇబ్బందులు ఎదుర్కొంటే దయచేసి మాకు ఫోన్ చేయాలన్నారు. ప్రభుత్వాసుపత్రులు చుట్టుపక్కల ఉన్నవి, యధావిధిగా పనిచేస్తాయని, ఇందుకు సిబ్బందిని కూడా పెట్టడం జరిగిందని, అప్రమత్తంగా కూడా పనిచేస్తారని, అంబులెన్సులు ఏర్పాటు, ఆసుపత్రికి వెళ్లి వచ్చే దారులు ఎక్కడ కూడా ఇబ్బంది ఉండదని తెలిపారు. అంతకుముందు డిప్యూటీ సీఎం హెలిప్యాడ్ వద్ద కాంపౌండ్ తొలగించి బ్యారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు.

హెలిప్యాడ్ వద్ద ఉన్న వైర్లు తొలగించాలని, జంగిల్ క్లియరెన్స్ చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. మంగళవారం కాన్వాయ్ రిహార్సల్స్, ట్రయల్ ల్యాండింగ్ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అహుడా చైర్మన్ టి.సి.వరుణ్, డీఎఫ్ఓ విగ్నేష్ అప్పావు, ఆర్డీఓలు కేశవ నాయుడు, వసంతబాబు, శ్రీనివాస్, జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, ఈఈ రాజగోపాల్, డిఈ కాటమయ్య, డిపిఓ నాగరాజునాయుడు, సర్వే ఎడి రూప్ల నాయక్, తహసీల్దార్లు హరికుమార్, మహబూబ్ భాష, మండల సర్వేయర్ రఘునాథ్, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ సాగులో రైతులు ఆధునిక సాంకేతికతనలు





**తుని సెప్టెంబర్ 8 తెలుగు రాష్ట్రం ప్రతినిధి**

వ్యవసాయ సాగులో రైతులు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలని ప్రభుత్వ విఫ్ యనమల దివ్య కోరారు.యాంత్రీకరణను అనుకరిస్తే ఓం వైపు పెట్టుబడులు తగ్గించుకోవచ్చని మరో వైపు అధిక పెట్టుబడులు సాధించుకోవచ్చని ఆమె అన్నారు.తుని మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు చింతంనీడి అబ్బాయి అధ్యక్షతన టి.తిమ్మాపురంలో జరిగిన కార్యక్రమానికి హాజరైన యనమల దివ్య సీనియర్ నేత యనమల రాజేష్ కూటమి నేతలతో కలిసి, వల్లూరు ,తిమ్మాపురం గ్రామాలకు చెందిన ఇద్దరు రైతులకు సబ్సిడీ తో ప్రభుత్వం ఇచ్చిన రెండు వ్యవసాయ డ్రోన్లను ప్రారంభించారు.వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించేందుకు కూటమి ప్రభుత్వం ప్రోత్సహకాలను అందిస్తుందన్నారు ఈకార్యక్రమంలో తుని మండల %వీరా% బొప్పన రాము,కాపారపు అబ్బులు, అత్తి అచ్యుత రావు, అత్తి సత్తిబాబు పోల్నాటి కృష్ణ,ఎడ్ల అప్పలరావు,అత్తి వెంకట సుబ్బారావు,బండి త్రిమూర్తులు రెడ్డి మాణిక్యాలు,అత్తి నర్సింహమూర్తి,అత్తి పెద్ద సత్యనారాయణ ,రావి సుబ్బారావు,చిట్టూరి రమణయ్య పాటు సోసైటీ అధ్యక్షుడు లాయర్ కృష్ణ,గజ్జి రాంబాబు,కొల్లి సత్యనారాయణ, కుర్రా వెంకట రమణ,దాసరి ఈశ్వరరావు,కొత్తూరి బుజ్జి,కుర్రా వెంకట శివకృష్ణ తమరాన సత్యనారాయణ,తమరాన రామకృష్ణ,అరిగెల నర్సింహమూర్తి తదితరులు పాల్గొన్నారు

# ఈతకోటలో అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే బండారు




**రావులపాలెం మండలం, సెప్టెంబర్ 8, తెలుగు రాష్ట్రం ప్రతినిధి,**

రావులపాలెం మండలం ఈతకోటలో ఆదివారం జరిగిన అగ్ని ప్రమాదంలో కొడమంచిలి శేఖర్, కొల్లి సత్యవతి గృహాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ అంశాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సోమవారం సంఘటనా స్థలానికి వెళ్లి బాధితులను పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందించారు. తహసీల్దార్ తో మాట్లాడి ప్రభుత్వం నుంచి అందాల్సిన సాయం త్వరితగతిన అందించాలని ఆదేశించారు. స్వచ్ఛంద సేవా సంస్థలు సైతం బాధితులను ఆదుకోవాలని పిలుపునిచ్చారు.

# రూ.25లక్షల ఆరోగ్య భీమాతో ప్రతీ కుటుంబానికి ఆరోగ్యం...

### 6 గంటల్లోనే చికిత్స అందేలా చర్యలు

### కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.....



**కొత్తపేట , సెప్టెంబర్ 8, తెలుగు రాష్ట్రం ప్రతినిధి,**

ఆదాయంతో సంబంధం లేకుండా,రాష్ట్రంలో 1కోటి 63లక్షల కుటుంబాలకు ఆరోగ్య రక్ష ఏర్పడేలా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం శుభ పరిణామమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. కొత్తపేట నియోజకవర్గ డాక్టర్ సెల్ అధ్యక్షులు గుత్తుల కేశవరావు అధ్యక్షతన రావులపాలెం క్యాంపు కార్యాలయంలో జరిగిన అవగాహన సమావేశంలో ఎమ్మెల్యే బండారు పాల్గొని ప్రసంగించారు. ప్రతీ కుటుంబానికి ఆరోగ్య భరోసా అందేలా ఈ పాలసీ ద్వారా వారికి రూ.25 లక్షల వరకూ ఉచిత వైద్య సేవలు అందుతాయని తెలిపారు. 3,247 రకాల వైద్యసేవలు, 2493 నెట్వర్క్ ఆసుపత్రుల్లో అందజేయనున్నారని తెలిపారు. ఆసుపత్రిలో చేరిన 6 గంటలలోపే చికిత్సకు అనుమతి లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.అనారోగ్య సమస్యలతో ఆసుపత్రుల్లో చేరి కుటుంబాలను అప్పుల బారిన పడకుండా ఈ భీమా కాపాడుతుందని, సీఎంఆర్ఎఫ్ద్వారా రోగులకు ప్రభుత్వం వైద్య సాయం అందిస్తుందని తెలిపారు. భారతదేశంలోనే మొట్టమొదటగా ఇటువం

# అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి లంకిశెట్టి ఫ్రెండ్ సర్కిల్ చేయూత





**మచిలీపట్నం , సెప్టెంబర్ 8, తెలుగు రాష్ట్రం ప్రతినిధి,**

ఇటీవల పెడన పట్టణం బ్రహ్మపురం లో జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన కుటుంబానికి మచిలీపట్నం లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో సోమవారం వితరణ కార్యక్రమం జరిగింది. 22వ వార్డు పెడన బ్రహ్మపురం చెందిన తాడిశెట్టి సత్యనారాయణ కు చెందిన నివాసగృహం, బడ్డికొట్టు, గ్యాస్ బండ లీకేజీ తో పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యాయి. మూడు లక్షల పైగా ఆస్తినష్టం జరిగింది. లంకిశెట్టి ఫ్రెండ్ సర్కిల్ కన్వీనర్, న్యాయవాది లంకిశెట్టి బాలాజీ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి వంట సామగ్రి ,నిత్యవసర వస్తువులు, బియ్యం , బట్టలు, రూ.3 వేలు నగదును సోమవారం అందజేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా ఇల్లు నిర్మించి ఇవ్వాలని స్వచ్ఛంద సంస్థలు సహకరించాలని బాలాజీ అన్నారు. అగ్ని బాధితులకు కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసి ప్రభుత్వపరంగా సహాయం అందించాలని కూడా జిల్లా కలెక్టర్ ని బాలాజీ కోరారు. ఈ కార్యక్రమంలో మాదిరెడ్డి అంజిబాబు, మల్లంపల్లి వీర వెంకట రామాంజనేయులు బాబు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి.. అమ్మకానికి తేడా తెలియని అజ్ఞానులు వైసీపీ నాయకులు- మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం సెప్టెంబర్ 8, తెలుగు రాష్ట్రం ప్రతినిధి,**

వైద్య కళాశాల లనుపిపిపి పద్ధతిలో అభివృద్ధి చేయడానికి, ప్రైవేటు పరం చేయడానికి మధ్య తేడా తెలియని అజ్ఞానులు వైసీపీ నేతలు అని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పిపిపి పద్ధతిలో తక్కువ ఖర్చుతో అభివృద్ధి చేస్తుంటే.. చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. సోమవారం నగరంలోని ఆర్అండ్బీ అతిథి గృహంలో మంత్రి మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్రంలో అధ్వాన్నంగా తయారైన వ్యవస్థల్ని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఒక్కొక్కటిగా క్రమబద్ధీకరిస్తున్నాం. ప్రజలకు మెరుగైన ప్రయోజనాలు అందించేందుకు చిత్తశుద్ధితో శ్రమిస్తున్నాం. కూటమి హయాంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, ప్రజలకు జరుగుతున్న మంచిని చూసి ఓర్వలేక జగన్ రెడ్డి అండ్ బ్లూ మీడియా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మెడికల్ కాలేజీలను ఎక్కడా ప్రైవేటీకరణ చేయడం లేదని, పిపిపి పద్ధతిలో తక్కువ ఖర్చుతో అభివృద్ధి చేస్తున్నాం. దాతల సహకారంతో మెడికల్ కాలేజీల నిర్మాణం గురించి మాట్లాడే వైసీపీ నేతలు.. గత ఐదేళ్లలో ఏం చేశారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.మచిలీపట్నం మెడికల్ కాలేజీని వైసీపీ హయాంలో కేవలం 30 %ఝుఝుఎబ% పనులు చేస్తే.. కూటమి ప్రభుత్వం వచ్చాక 55శాతం పనులు పూర్తి చేశాం. జగన్ రెడ్డి నామమాత్రంగా క్లాసులు ప్రారంభించగా, మేము పూర్తిస్థాయిలో తరగతులు



ప్రారంభించాం. వైసీపీ పాలనలో పీజీ కోర్సులకు నిధులు కూడా దారి మళ్లించారు. మచిలీపట్నం ప్రజలకు ఉన్నత వైద్య విద్య అందించడం మాకే లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ పాలనలోనే 1986లో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీని స్థాపించాం. ముఖ్యమంత్రిగా చంద్రబాబు 22 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తే.. జగన్ రెడ్డి ఎన్ని ఏర్పాటు చేశారో సమాధానం చెప్పగలరా అని ప్రశ్నించారు. 17 కాలేజీలు అంటూ హడావుడి చేస్తున్న వైసీపీ నేతలు వాటిపై చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు.సామాజిక సంక్షేమం గురించి వైసీపీ నేతలకు జగన్ రెడ్డికి మాట్లాడే కనీస అర్హత కూడా లేదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 64 లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేశాం. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఏప్రిల్ నుండే పెంచిన పెన్షన్లను అమలు చేస్తూ.. జులైలో ఒక్కొక్కరికి రూ.7వేలు అందించాం. దివ్యాంగులకు రూ.6 వేలు, పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేలు చొప్పున అందించాం. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 48 లక్షల మందికి, తల్లికి వందనం పథకాన్ని 67 లక్షల మందికి అందించాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాలను పక్కాగా అమలు చేశాం. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని పకడ్బందీగా అమలు చేస్తుంటే.. మాట తప్పి మడమ తిప్పిన జగన్ రెడ్డి విమర్శలు చేస్తున్నాడు. అసలు సంక్షేమం గురించి మాట్లాడే అర్హతే జగన్ రెడ్డికి లేదని ఎద్దేవా చేశారు. వైసీపీ ప్రజలకు ఎలా మేలు చేయాలా అని కూటమి ఆలోచిస్తుంటే.. ప్రజల్ని తప్పుదోవ పట్టించడం, దుష్ప్రచారం చేయడంపై వైసీపీ నేతలు దృష్టి సారించినట్లున్నారన్నారు. వైసీపీ హయాంలో జరిగిన మద్యం కుంభకోణం మొత్తం బయటకు వస్తుండడంతో దిక్కుతోచని స్థితిలో ప్రభుత్వంపై నిందలేస్తున్నారని మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. కార్యక్రమంలో టౌన్ పార్టీ ప్రెసిడెంట్ లోగిశెట్టి స్వామి, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, కార్పొరేటర్లు అన్నం ఆనంద్, దేవరపల్లి అనిత, మరకాని సమతా కీర్తి, చిత్తజల్లు నాగరాము, దింతకుర్తి సుధాకర్,మార్కెట్ యార్డు చైర్మన్ కుంచె నాని, జనసేన నాయకుడు మాదివాడ రాము తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల పంపిణీపై మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన సమీక్ష

**ఏలూరు , సెప్టెంబర్ 8, తెలుగు రాష్ట్రం ప్రతినిధి,**



ఏలూరులోని కలెక్టరేట్ ప్రాంగణంలోని గోదావరి సమావేశం మందిరంలో యూరియా మరియు ఎరువుల పంపిణీపై ఏలూరు జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొన్నారుఈ సందర్భంగా దెందులూరు నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలను జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ ప్రత్యేకంగా నివేదించారు ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ “రైతులెవరు అధైర్య పడాల్సిన అవసరం లేదు - అందరికీ యూరియాను అందచేస్తున్నాం. కొన్ని మీడియా కథనాల్లో యూరియా కొరత అంటూ వస్తున్న వార్తలతో అభద్రతకు గురై రైతులు ఆందోళన చెందడం వల్ల యూరియా కృత్రిమ కొరత ఏర్పడుతుంది. అయితే అదనంగా యూరియా తీసుకున్న రైతులకు సుదీర్ఘ కాలం నిల్వ చేసుకునే అవకాశం కూడా వారికి ఉండదు..సొసైటీలకు అందించే యూరియా స్టాకులు ఒకేసారి అవసరమైన మేర అందించటం , అదే విధంగా యూరియా స్టాక్ వచ్చిన వెంటనే రైతులకు అందించేలా ఈ-పాస్ సాంకేతిక సమస్యలను పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి సెల్వి, జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి, ఎమ్మెల్యేలు సొంగ రోషన్ , చిర్రీ బాల రాజు సహా జిల్లాలోని వివిధ ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీల చైర్మన్లు, వ్యవసాయ శాఖ అధికారులు మార్కెటింగ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

# అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

## -పిజిఆర్ఎస్ లో అందిన అర్జీలు 324 -జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.



ఏలూరు, సెప్టెంబర్ 8, తెలుగు రాష్ట్రం ప్రతినిధి,

సంచార జాతుల వారి పిల్లలను విద్యకు దూరంచేయవద్దని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వారి తల్లిదండ్రులకు హితవు పలికారు. ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లాస్థాయి అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తో పాటు జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ యం.ముక్కంటి,ఏలూరు ఆర్డిఓ యం. అచ్యుత అంబరీష్,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దేవకిదేవి, అర్జీలు స్వీకరించారు. ఈసందర్భంగా వివిధ సమస్యల పరిష్కారానికి ప్రజల నుంచి 324 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా సంచారజాతులకు చెందిన పలు కుటుంబాల పిల్లలకు ఆధార్ కల్పించాలని వారిని దత్తత తీసుకున్న వంగాయిగూడెం మున్సిపల్ ఎలిమెంట్రీపాఠశాల ప్రధానోపాధ్యాయులు వర్ధనపు శ్రీనివాసరావు జిల్లా కలెక్టర్ వారిని కలిసి సంచార జాతుల పిల్లలకు ఆధార్ కార్డులు జారీ చేయాలనీ కోరారు,దీనిపై జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి స్పందిస్తూ ఆ కుటుంబాల వారి సమస్యలను తెలుసుకుని వారికి అవసరమైన ఆదార్ కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వారి పిల్లలను పాఠశాలకు పంపాలని సూచించారు. పిజిఆర్ఎస్ లో ప్రజలు సమర్పించిన అర్జీల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవచూపాలని ఆయా శాఖల వారీగా వచ్చిన అర్జీలను పరిశీలించి పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. అర్జీల పరిష్కారంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులు, ఉద్యోగులు అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. పీజేఆర్ ఎస్ లో ప్రజల నుంచి అందిన అర్జీల పరిష్కార సరళిపై ప్రధానంగా దృష్టి సారించాలన్నారు.పి జి ఆర్ ఎస్ కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా నిర్వహించి క్షేత్రస్థాయిలో ఉత్పన్నమయ్యే సమస్యలకు క్షేత్ర స్థాయిలోనే పరిష్కార మార్గాలు చూపించి అర్జీలు రీఓపెన్‌కు ఆస్కారం లేకుండా చూడాలన్నారు.అందిన అర్జీలలో కొన్ని. శనివారపుపేటకు చెందిన పరసా వెంకటరత్నం అర్జీనిస్తూ తమ ప్రాంతంలో విద్యుత్ వైర్లు కిందకు వ్రేలాడుతూ పిల్లలకు అందేటట్లు ఉన్నాయని వాటిని సరిచేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. చింతలపూడి మండలం ప్రగడవరంకు చెందిన ఎన్. నాగేశ్వరరావు అర్జీనిస్తూ తమ భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. టి. నర్సాపురం మండలం బొర్రంపాలెంకు చెందిన్ ముంగర సాయిబాబా అర్జీనిస్తూ ఎర్రకాలువ ప్రాజెక్ట్ వద్ద తమ జీవనం సాగిస్తున్నామని, 2018లో సొసైటీలో తమకు సభ్యత్వం ఉన్నప్పటికీ 2024లో తమ పేరు తొలగించడం జరిగిందన్నారు. మాకు సభ్యత్వం కల్పిస్తూ కొత్త మత్స్యకార సొసైటీ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కలిదిండి మండలం కొండంగికి చెందిన కొల్లాటి వెంకటేశ్వరరావు అర్జీనిస్తూ తమ భూమికి పట్టాదారు పాస్ పుస్తకం , 1బి అడంగళ్ లో పేరు నమోదుకు చర్యలు తీసుకోవాలని కోరారు. పెదవేగికి చెందిన బొల్లికొండ శ్రీనివాసరావు అర్జీనిస్తూ మండల కేంద్రంలో పిహెచ్ సికు దానంచేసిన భూమిని అక్రమంగా ఆక్రమించుకున్నవారిపై చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు. కలిదిండి మండలం గురవాయిపాలెంకు చెందిన ఎస్. దామోదరరావు, తదితర రైతులు అర్జీనిస్తూ తమ భూములను సబ్ డివిజన్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేటు సిబ్బంది పాల్గొన్నారు.......



# మంత్రి దుర్గేష్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన ఎపి నాటక అకాడమీ డైరెక్టర్ జివి రమణ



రాజమహేంద్రవరం, సెప్టెంబరు 8 .తెలుగు రాష్ట్రం ప్రతినిధి

సాంస్కృతిక పర్యాటక సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ని" రాకా" సాంస్కృతిక సంస్థ రాజమహేంద్రవరం ప్రధాన కార్యదర్శి, గాయకులు, ఇటీవల ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ డైరెక్టర్ గా నియమితులైన జీవీ రమణ, శ్రీ జ్ఞానసరస్వతి పీఠం వ్యవస్థాపకులు తోట సుబ్బారావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ నాటక అకాడమీ డైరెక్టర్ గా రాజమండ్రి నుంచి సరైన వ్యక్తిని నియమించగలిగామని, ఈ డైరెక్టర్ పదవికి తప్పకుండ వన్నె తేగలరని జీవీ రమణను అభినందించారు. త్వరలో నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణను కల్సి భవిష్యత్ కార్యాచరణ చర్చిద్దామని సూచించారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి : కలెక్టర్ నాగరాణి



భీమవరం: ిెలుగు రాష్ట్రం ప్రతినిధి

ఆదివారం భీమవరం ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని పలు వార్డులను సందర్శించి, రోగులతో స్వయంగా మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. వైద్య సేవలు ఎలా అందిస్తున్నారు, మీ పట్ల మర్యాదగా వ్యవహరిస్తున్నారా, ఎవరైనా డబ్బులు అడుగుతున్నారా, రక్త పరీక్షలు ఇక్కడే చేస్తున్నారా అని పలు ప్రశ్నలు వేసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. చికిత్స పొందుతున్న వారు ఆసుపత్రి సేవలు పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వైద్యులను అభినందిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రికి పేద, మధ్యతరగతి వర్గాలు ప్రజలు వైద్యానికి వస్తారని వారినీ మర్యాదతో పలకరించడంతోపాటు, మంచి సేవలు అందించాలని సూచించారు. పశ్చిమగోదావరి జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రిలలో అందుతున్న వైద్య సేవలలో మీ అందరి కృషి వలన రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో ఉన్నామని, ఇదే స్ఫూర్తిని ఇకముందు కూడా కొనసాగించేలా మరింత మెరుగైన సేవలను ప్రజలకు అందించాలని తెలిపారు. ఆసుపత్రి సందర్శన సమయంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ లక్ష్మణ్ గీతానంద్, ఆర్ ఎం ఓ డాక్టర్ కే. ప్రవీణ్ కుమార్, డాక్టర్ సుబ్బలక్ష్మి, డాక్టర్ పద్మ, తదితరులు ఉన్నారు. జిల్లా సమాచారం శాఖ, భీమవరం నుండి జారీ చేయడం అయినది.

# వికలాంగత్వం చూసి చలించిన జిల్లా కలెక్టర్ తక్షణ చర్యలకు ఆదేశాలు...



భీమవరం: తెలుగు రాష్ట్రం ప్రతినిధి

సోమవారం పీజీఆర్ఎస్ లో తమ సమస్యలను విన్నవించేందుకు వచ్చిన ప్రజలతో కలెక్టరేట్ ప్రాంగణమంతా హడావిడిగా ఉంది. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరానికి వెళ్లే త్రోవలో దివ్యాంగుడైన బొడ్డు రాఘవేంద్ర వీల్ చైర్ లో మెలికలు తిరిగిపోతూ ఉన్న దృశ్యాన్ని చూసి ఒక అడుగు వెనక్కి వేసి వారి వద్దకు వచ్చి ఏమైందని ప్రశ్నించారు. చిన్ననాటి నుండి ఇదే పరిస్థితి అని వీల్ చైర్ లో కూడా నిలకడగా కూర్చోపెట్టలేని పరిస్థితిఅని తెలిపారు. ఇటువంటి వ్యక్తిని ఎందుకు ఇలా ఇబ్బంది పడుతూ తీసుకొచ్చారు, మీకున్న సమస్య ఏంటి అని వివరాల అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం దివ్యాంగుల పెన్షన్ కింద రూ.6 వేలు అందుచున్నదని, ఎప్పుడో తీసుకున్న సదరం సర్టిఫికెట్ లో 45 శాతం వికలాంగత్వం మాత్రమే నమోదు చేయడంతో మెడికల్ పెన్షన్ ను అందుకోలేకపోతున్నామని, మా అబ్బాయిని చూసుకోవడం చాలా కష్టంగా ఉందని, ఎప్పుడు ఇద్దరు వ్యక్తులు పనులు మానుకుని దగ్గర ఉండి చూసుకోవాల్సిన పరిస్థితి ఉందని వాపోయారు. ఈ విషయమై చలించిన జిల్లా కలెక్టర్ వెంటనే డిసిహెచ్ఎస్ ని పిలిచి కొత్తగా సదరం సర్టిఫికెట్ మంజూరుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కేసు చాలా దయనీయంగా ఉందని, ప్రత్యేక కేసు కింద ప్రభుత్వానికి సిఫార్సు చేస్తూ పంపడానికి అవసరమైన ప్రతిపాదన సిద్ధం చేస్తే నేనే సంతకం చేసి పంపించడం జరుగుతుందని ఆదేశించారు. అనంతరం వారి తల్లిదండ్రులతో మాట్లాడుతూ అధైర్య పడవద్దు అని సదరం సర్టిఫికెట్ మంజూరుకు చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రత్యేక కేసుగా సిఫార్సు చేసి లేఖను పంపడం జరుగుతుందని తెలిపారు. జిల్లా సమాచార శాఖ, భీమవరం నుండి జారీ చేయడమైనది.

# ఇమామ్‌లు,మౌజన్లకు గౌరవ వేతన బకాయిలు తక్షణమే విడుదల చేయాలి.




కాకినాడ సెప్టెంబరు 8 తెలుగు రాష్ట్రం ప్రతినిధి

ఆదాయం తక్కువ ఉన్న మసీదుల్లో పనిచేస్తున్న ఇమామ్ మౌజన్‌లకు ఇవ్వాల్సిన 11నెలల గౌరవ వేతన బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ముస్లిం మైనారిటీ నాయకులు కోరారు. ఈమేరకు సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనాకు వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 2025 సెప్టెంబర్ వరకు ఎనిమిది నెలల గౌరవ వేతనాలు బకాయిలు, మరియు ఎలక్షన్ కాలంలో ఇవ్వవలసిన మూడు నెలల గౌరవ వేతనాలు పెండింగ్లో ఉన్నవి మొత్తం కలిపి 11 నెలలది ఇవ్వవలసి ఉన్నదన్నారు. కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ పార్టీ స్టేట్ జనరల్ సెక్రటరీ ఎస్ కె కరీం బాషా పేర్కొన్నారు. వైఎస్ఆర్సిపి పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు ఎండి భాషా వైఎస్ఆర్సిపి పార్టీ సిటీ అధ్యక్షుడు కాలిద్ బిన్ వాలిద్, మాజీ వాక్ఫ్ బోర్డ్ మాజీ అధ్యక్షుడు రెహమాన్ ఖాన్, హేమంత్, మాజీ కార్పొరేటర్ సత్యనారాయణ, సీనియర్ నాయకులు అజ్జు, మయూరి అలీషా, చాంద్ భాషా , ఇర్ఫాన్ , నౌషద్, కిషోర్, షఉ మార్ట్ జిలాని, జాఫర్, మున్నా,తదితరులు పాల్గొన్నారు.

# ‘మీకోసం’కు 12 అర్జీల స్వీకరణ

## జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి , ఐపీఎస్.,



భీమవరం.తెలుగు రాష్ట్రం ప్రతినిధి

ప్రజా పిర్యాదులపై నిర్లక్ష్యం వహించకుండా, నిర్ణీత గడువులోగా చట్ట పరిధిలో శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ........నేటి పోలీసు “పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం” కార్యక్రమంలో 13 అర్జీల స్వీకరణ.......ప్రజా పిర్యాదులపై నిర్లక్ష్యం వహించకుండా, నిర్ణీత గడువులోగా చట్ట పరిధిలో శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ శ్రీ అద్నాన్ నయీం అస్మి , ఐపీఎస్., గారు పోలీస్ అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ 8 న సోమవారం నాడు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. వివిధ రకాల సమస్యలతో వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను ఎస్పీ గారు స్వయంగా స్వీకరించి వారి సమస్యలను విని, సానుకూలంగా స్పందించి, వారి సమస్యలపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కారం అందిస్తామని భరోసా ఇచ్చారు.సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి అర్జీదారుల సమస్యలను చట్ట పరిధిలో విచారించి నిర్ణిత గడువులోగా పరిష్కారం చూపాలన్నారు. వివిధ సమస్యలతో పోలీస్ కార్యాలయాలకు వచ్చే బాధితులకు భరోసాగా పోలీస్ శాఖ ఉండాలన్నారు. అర్జీలు మరల మరల పునరావృతం కాకుండా పూర్తి స్థాయిలో విచారించి శాశ్వతంగా పరిష్కారం చూపాలని ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈరోజు నిర్వహించిన “ప్రజా సమస్యల పరిష్కార వేదిక” కార్యక్రమంలో కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, భర్త/అత్తారింటి వేధింపులు,భూ-ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్లైన్ మోసం,ప్రేమ పేరుతో మోసం, ఆస్థి తగాదాలు,ఇతర పలు సమస్యలపై మొత్తం 13 అర్జీలను ఎస్పీ స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) శ్రీ వి. భీమారావు గారు,జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీ వి.పుల్లారావు గారు, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ శ్రీ దేశంశెట్టి వెంకటేశ్వరరావు గారు మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే పెద్దపీట

## పెరవలి మండల తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్

## ప్రతి అర్జీని పరిశీలించి అర్జీదారునికిన్యాయం చేయాలన్న మంత్రి దుర్గేష్




నిడదవోలు .తెలుగు రాష్ట్రం ప్రతినిధి

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రాధాన్యం అని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. సోమవారం నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండల తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (PGRS) కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా విన్నారు. పీజీఆర్ఎస్ వచ్చిన అర్జీలు పెండింగ్ లో లేకుండా నిర్ణీత కాల వ్యవధి లోనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు.అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా ప్రజల నుంచి వివిధ సమస్యలపై స్వీకరించిన అర్జీలను ఎప్పటి కపుడు పరిశీలించి, సకాలంలో నాణ్యమైన పరిష్కారాన్ని చూపాలన్నారు. .రాష్ట్ర ప్రభుత్వం పీజిఆర్ఎస్ కు అధిక ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. సమస్యపై తీసుకున్న చర్యలతో అర్జీదారుడు సంతృప్తి చెందాలని, అర్జీ మరలా రీ ఓపెన్ అయ్యే పరిస్థితి ఉండరాదన్నారు. ఈ సందర్భంగా పలువురు అధికారులతో మంత్రి దుర్గేష్ నేరుగా ఫోన్ కాల్ లో మాట్లాడారు.ప్రతి పౌరుడి అండతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ తెలిపారు. ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపడుతున్న ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదికలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మంత్రి దుర్గేష్ స్పందించిన తీరుపై పౌరులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రియా సౌజన్య, పెరవలి తహశీల్దార్ కే. నిరంజన్, ఎంపీడీవో కే. ఉమా రాజ్యలక్ష్మీ పద్మజ, ఏవో గంటా శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ శంకర్, ఏపిఎం రామకృష్ణ, ఈఓఆర్డి సిహెచ్ వెంకటరమణ, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి మరో 50,000 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా

## ఫలించిన సీఎం చంద్రబాబు విశేష కృషి

## రైతాంగం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

అమరావతి, సెప్టెంబరు 8 తెలుగు రాష్ట్రం ప్రతినిధి



రాష్ట్రానికి మరో 50,000 మెట్రిక్ టన్నుల యూరియా కేటాయింపు జరగడం పట్ల రైతాంగం హర్షం వ్యక్తం చేసింది. ఈ యూరియా కేటాయింపు వెనుక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి విశేష కృషి ఉన్నదని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. సెప్టెంబర్ నెలలో యూరియా వినియోగం ఎక్కువగా ఉండే దృష్ట్యా, అధిక మొత్తంలో యూరియా దిగుమతి జరగడం రైతులకు ఉపశమనం కలిగిస్తుందని అన్నారు. ఇది కేవలం చంద్రబాబు నాయుడు గారి కృషి వల్లే సాధ్యమైందని రైతు సంఘాలు ప్రశంసించాయని చెప్పారు. గత ఆగస్టు నెలలో కేటాయించిన 81,000 మెట్రిక్ టన్నులకు అదనంగా ప్రస్తుతమిది 50,000 మెట్రిక్ టన్నుల కేటాయింపు అని వెల్లడించారు. రాబోయే రెండు రోజుల్లో కాకినాడ, విశాఖ, మంగళూరు, జైగర్ నౌకాశ్రయాలకు యూరియా సరఫరా చేరుకోనున్నట్లు తెలిపారు. నౌకాశ్రయాల నుండి రాష్ట్రానికి తక్షణమే రైల్వే గూడ్స్ రేకుల ద్వారా ఎరువులు సరఫరా అయ్యేలా కేంద్ర పౌర విమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన నాయుడు దిశానిర్దేశం చేసినట్టు వివరించారు. దేశవ్యాప్తంగా యూరియా సరఫరాలో ఏర్పడిన ప్రతిష్టంభన సమయంలో రాష్ట్ర రైతులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా కేంద్ర ప్రభుత్వంతో, ముఖ్యంగా కేంద్ర ఎరువుల రసాయనిక మంత్రి నడ్డా గారితో చర్చలు జరిపారు. ఆ కృషి ఫలితంగా 50,000 మెట్రిక్ టన్నుల యూరియా కేటాయింపుగా లభించింది. రాష్ట్ర రైతాంగం తరపున గౌరవ ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ఇప్పటివరకు 41,183 మెట్రిక్ టన్నులు రైతుసేవ కేంద్రాలకు సరఫరా అయ్యాయని, మిగతా 40,968 మెట్రిక్ టన్నులు రవాణాలో ఉన్నాయని తెలిపారు. రైతులు ధైర్యంగా ఉండాలని, ఎటువంటి ఎరువుల కొరత లేదని హామీ ఇచ్చారు. శాస్త్రీయంగా, తక్షణ అవసరాలకు అనుగుణంగా వ్యవసాయ అధికారుల సూచనల మేరకు మాత్రమే యూరియా వాడాలని సూచించారు. గ్రామస్థాయిలో ఎరువుల వినియోగంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వ్యవసాయ సంచాలకులు డిల్లీ రావుకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రానికి సమృద్ధిగా ఎరువులను కేటాయించేలా చేసిన కృషికి మరోసారి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి మంత్రి అచ్చెన్నాయుడు కృతజ్ఞతలు తెలిపారు.

తెలుగురాష్ట్రం దినపత్రిక

SPORTS NEWS

https://epaper.teluguraastram.com

అమలాపురం
సెప్టెంబర్ 09,
మంగళవారం 2025





# ఆసియా హాకీ కప్ విజేత భారత్

## ఫైనల్లో దక్షిణకొరియాపై గెలుపు



రాజ్‌గిర్: ఆసియా హాకీ కప్ విజేతగా భారత్ నిలిచింది. బిహార్‌లోని రాజ్‌గిర్ వేదికగా దక్షిణ కొరియాతో ఆదివారం హెూరాహెూరీగా సాగిన పోరులో భారత హాకీ జట్టు విజయదుందుబి మోగించింది. డిఫెండింగ్ ఛాంపియన్ దక్షిణ కొరియాపై 4-1 తేడాతో గెలుపొంది.. హాకీ ప్రపంచకప్ టోర్నీకి అర్హత సాధించింది. భారత్ జట్టు హాకీ ఆసియాకప్ గెలవడం ఇది నాలుగోసారి. ఇంతకు ముందు 2003, 2007, 2017లో విజేతగా నిలిచింది. 8 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది.ఆదివారం మ్యాచ్ తొలి నిమిషంలోనే సుఖ్‌జీత్ సింగ్ ఓ గోల్ కొట్టగా.. 28, 45వ నిమిషాల్లో దిల్‌ప్రీత్ సింగ్ రెండు గోల్స్ రాబట్టాడు. చివరికి 50వ నిమిషంలో అమిత్ రోహిదాస్ చివరి గోల్‌కొట్టి భారత్‌కు విజయాన్నందించాడు. 51వ నిమిషంలో దక్షిణ కొరియా ఆటగాడు డెయిన్ సన్ గోల్ చేశాడు. తాజా విజయంతో ప్రపంచ హాకీ టోర్నీకి అర్హత సాధించిన భారత్.. వచ్చేఏడాది ఆగస్టు 14 నుంచి 30 వరకు బెల్జియం, నెదర్లాండ్స్ వేదికగా జరగబోయే మ్యాచ్‌ల్లో సత్తా చాటనుంది.




# 8 జట్ల గురించి 8 కీలక విషయాలు..

## ఈసారి ప్రత్యేకంగా ఆసియాకప్..

**ఆసియా కప్ 17వ సీజన్ ప్రారంభం కానుంది. ఈసారి 8 జట్ల మధ్య మ్యాచ్‌లు సెప్టెంబర్ 9 నుంచి సెప్టెంబర్ 28 వరకు యూఏఈలోని అబుదాబి, దుబాయ్ నగరాల్లో జరుగుతాయి. ఆసియా కప్ 2025లో అన్ని మ్యాచ్‌లు భారత కాలమానం ప్రకారం రాత్రి 8 గంటలకు ప్రారంభమవుతాయి. సెప్టెంబర్ 15న 17వ సీజన్‌లో ఒకే ఒక డబుల్ హెడర్ డే ఉంటుంది. ఆ రోజు, మొదటి మ్యాచ్ సాయంత్రం 5:30 గంటలకు ప్రారంభమవుతుంది. రెండవ మ్యాచ్ రాత్రి 8 గంటలకు ప్రారంభమవుతుంది.**




### ఆతిథ్యం భారత్ చేతిలోనే..
### కానీ, యూఏఈలో ఎందుకు నిర్వహిస్తారు?

ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే ఈసారి ఆసియా కప్‌ను యూఏఈలో ఎందుకు నిర్వహిస్తున్నారు? కాబట్టి, భారత్ వర్సెస్ పాకిస్తాన్ మధ్య రాజకీయ పరిస్థితి దీనికి ఒక పెద్ద కారణం. భారత్ 2025 ఆసియా కప్‌నకు అధికారిక ఆతిథ్యం ఇచ్చింది. కానీ, పాకిస్తాన్‌తో రాజకీయ సంబంధాలు దెబ్బతిన్న కారణంగా, ఇప్పుడు రెండు జట్లు ఇరు దేశాల్లో మ్యాచ్‌లు ఆడడం లేదు. భారత్ ఈ టోర్నమెంట్‌ను ఆతిథ్యం ఇచ్చి ఉంటే, పాకిస్తాన్‌తో జరిగే మ్యాచ్‌లు తటస్థ వేదికలో జరిగేవి. 2025 ఛాంపియన్స్ ట్రోఫీని నిర్వహించే సమయంలో భారత్ మ్యాచ్‌లను యూఏఈలో నిర్వహిస్తున్నారు. కాబట్టి, బీసీసీఐ అధికారిక ఆతిథ్యం ఇస్తున్నప్పటికీ, ఈసారి మ్యాచ్‌లు యూఏఈలో జరుగుతాయన్నమాట.

### మొదటి ఆసియా కప్‌లో ఎన్ని జట్లు ఆడాయి?

మొదటి ఆసియా కప్ 1984 సంవత్సరంలో జరిగింది. అంటే, మొదటి వన్డే ప్రపంచ కప్ జరిగిన సరిగ్గా 9 సంవత్సరాల తర్వాత. భారత్, పాకిస్తాన్, శ్రీలంక మాత్రమే మొదటి ఆసియా కప్‌లో పాల్గొన్నాయి. భారత జట్టు ఆసియా కప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ మాత్రమే కాదు, ఈ టోర్నమెంట్‌లో అత్యంత విజయవంతమైన జట్టు కూడా. 2023లో వన్డే ఫార్మాట్‌లో జరిగిన ఆసియా కప్ ఫైనల్‌లో శ్రీలంకను ఓడించి భారత జట్టు 8వ సారి టైటిల్‌ను గెలుచుకుంది. భారత్ తర్వాత, శ్రీలంక 6 సార్లు ట్రోఫీని ఎత్తిన రెండవ అత్యంత విజయవంతమైన జట్టుగా నిలిచింది. మరోవైపు, పాకిస్తాన్ కేవలం 2 ఆసియా కప్‌లను మాత్రమే గెలుచుకుని జాబితాలో మూడవ స్థానంలో ఉంది.

### ఆసియా కప్ ఫార్మాట్..

ఆసియా కప్ ప్రారంభమైనప్పుడు, ఇది వన్డే ఫార్మాట్ టోర్నమెంట్. కానీ గత దశాబ్ద కాలంగా, దీనిని టీ20 ఫార్మాట్‌లోనూ నిర్వహిస్తున్నారు. ఇది రాబోయే ప్రపంచ కప్ ఫార్మాట్‌పై ఆధారపడి ఉండటం ప్రారంభించింది. 2023లో జరిగిన చివరి ఆసియా కప్ వన్డే ఫార్మాట్‌లో ఉంది. ఆ సంవత్సరం వన్డే ప్రపంచ కప్‌నకు కొన్ని నెలల ముందు ఆ టోర్నమెంట్ జరిగింది. ఈసారి ఆసియా కప్ టీ20 ఫార్మాట్‌లో ఉంది. ఎందుకంటే టీ20 ప్రపంచ కప్ వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరగనుంది.

### ఇప్పటివరకు అత్యధిక జట్లు పాల్గొన్న ఆసియా కప్ ఏది?

ఈసారి అత్యధిక జట్లు ఆడుతున్న ఆసియా కప్ ఇది. భారత్, పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ మాత్రమే కాకుండా, వాటితో సహా మొత్తం 8 జట్లు ఆసియా కప్ 2025లో మొదటిసారి ఆడుతున్నాయి. భారత్, పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ ప్రత్యక్ష అర్హత సాధించిన 5 జట్లు. మిగిలిన 3 జట్లు UAE, ఒమన్, హాంకాంగ్. ఈ మూడు జట్లు గత సంవత్సరం పురుషుల %ూాజజ% ప్రీమియర్ కప్‌లో బాగా రాణించాయి.

### 2025 ఆసియా కప్‌లో నేపాల్ ఎందుకు భాగం కాదు?

2025 ఆసియా కప్‌లో నేపాల్ లేకపోవడానికి కారణం గత సంవత్సరం పురుషుల ACC ప్రీమియర్ కప్‌లో దాని ప్రదర్శన. నేపాల్ జట్టు తన గ్రూప్‌లో అగ్రస్థానంలో నిలిచింది. కానీ, సెమీ-ఫైనల్స్‌లో UAE చేతిలో ఓడిపోయింది. మూడవ స్థానం కోసం జరిగిన మ్యాచ్‌లో హాంకాంగ్ చేతిలో ఓడిపోయింది.

### 2025 ఆసియా కప్ ఫార్మాట్ ఏమిటి?

8 జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. భారతదేశంతో పాటు, గ్రూప్ Aలో ఒమన్, పాకిస్తాన్, %ఖూాజు% ఉన్నాయి. గ్రూప్ Bలో బంగ్లాదేశ్, శ్రీలంక, హాంకాంగ్, ఒమన్ ఉన్నాయి. రెండు గ్రూపుల నుంచి టాప్ 2 జట్లు సూపర్ ఫోర్ రౌండ్‌కు అర్హత సాధిస్తాయి. అక్కడ వారు ఒకదానితో ఒకటి ఆడతారు. ఆ తర్వాత ఆ జట్లలో రెండు జట్లు సెప్టెంబర్ 28న టోర్నమెంట్ ఫైనల్‌లో ఆడతాయి.

### ఆ మ్యాచ్‌లో భారత్, పాకిస్తాన్ ఆడతాయా?

ఇంతకుముందు ఈ మ్యాచ్ గురించి నీలి మేఘాలు కమ్ముకున్నాయి. కానీ, భారత ప్రభుత్వ తాజా వైఖరి తర్వాత, ఆసియా కప్ 2025లో ఆడటానికి మార్గం సుగమం అయింది. భారత్ వర్సెస్ పాకిస్తాన్ ద్వైపాక్షిక టోర్నమెంట్లు ఆడలేవని, కానీ వారు బహుళ దేశాల టోర్నమెంట్లలో ఆడవచ్చని భారత ప్రభుత్వం తెలిపింది.

### ఆసియా కప్‌లో భారత్, పాకిస్తాన్ ఎన్నిసార్లు తలపడతాయి?

2025 ఆసియా కప్‌లో భారత్, పాకిస్తాన్ మధ్య తొలి మ్యాచ్ సెప్టెంబర్ 14న దుబాయ్‌లో జరగనుంది. కానీ, దానితో పాటు, రెండు జట్లు టోర్నమెంట్‌లో మరో రెండుసార్లు తలపడే అవకాశం ఉంది. ఈ రెండు జట్లు సూపర్ ఫోర్‌కు చేరుకున్నప్పుడు ఇది రెండోసారి కావొచ్చు. ఈ రెండు జట్లు ఫైనల్‌కు చేరుకున్నప్పుడు మూడోసారి కావొచ్చు. ఇప్పటివరకు ఆసియా కప్‌లో భారత్-పాక్ ఫైనల్ జరగలేదు.

# ఒకప్పుడు మూడే టీమ్స్.. ఫైనల్స్ లేవు..

## మొదటి ఆసియా కప్‌ని గెలుచుకున్న టీమ్ ఏదో తెలుసా ?





**ఆసియా కప్ 2025 సీజన్ మరికొద్ది గంటల్లో ప్రారంభం కాబోతోంది. ఈసారి ఏకంగా 8 జట్లు ఈ టోర్నమెంట్‌లో పాల్గొంటున్నాయి. అయితే 41 ఏళ్ల క్రితం తొలిసారి జరిగిన ఆసియా కప్‌లో కేవలం మూడు జట్లు మాత్రమే పాల్గొన్నాయి. ఫైనల్ మ్యాచ్ కూడా లేకుండానే ఒక జట్టు విజేతగా నిలిచింది. ఆసియా కప్ చరిత్ర గురించి, తొలి టోర్నమెంట్ విశేషాలు గురించి ఈ వార్తలో తెలుసుకుందాం.**

### ఆరంభంలో కేవలం మూడు జట్లు మాత్రమే..

ప్రస్తుతం క్రికెట్ ప్రపంచంలో అత్యంత ప్రతిష్టాత్మక టోర్నమెంట్లలో ఆసియా కప్ ఒకటి. 2025లో ఆసియా కప్ 17వ ఎడిషన్ ప్రారంభం కాబోతోంది. కానీ, తొలి ఆసియా కప్ గురించి తెలుసుకుంటే ఆసక్తికరమైన విషయాలు కనిపిస్తాయి. మొట్టమొదటి ఆసియా కప్ టోర్నమెంట్ 1984లో యూఏఈ వేదికగా జరిగింది. ఆ సమయంలో కేవలం మూడు జట్లు మాత్రమే ఇందులో పాల్గొన్నాయి. అవి భారత్, శ్రీలంక, పాకిస్తాన్. ఈ మూడు జట్ల మధ్య రౌండ్ రాబిన్ ఫార్మాట్‌లో మ్యాచ్‌లు జరిగాయి.. అంటే ప్రతి జట్టు మిగతా రెండు జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడింది.


### ఫైనల్ మ్యాచ్‌తో పని లేకుండానే..

ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. ఆసియా కప్ తొలి ఎడిషన్‌లో ఫైనల్ మ్యాచ్ అనేదే లేదు. అన్ని జట్లు తమ మ్యాచ్‌లు ఆడిన తర్వాత పాయింట్ల పట్టికలో ఏ జట్టు టాప్‌లో ఉంటుందో ఆ జట్టే విజేతగా నిలుస్తుంది. ఆ టోర్నమెంట్లో శ్రీలంక, పాకిస్తాన్‌పై విజయం సాధించింది. ఆ తర్వాత, సునీల్ గవాస్కర్ నేతృత్వంలోని టీమిండియా శ్రీలంకపై 10 వికెట్ల తేడాతో, పాకిస్తాన్‌పై 54 పరుగుల తేడాతో అద్భుతమైన విజయం సాధించింది. ఈ విజయాలతో భారత జట్టు మొత్తం నాలుగు పాయింట్లతో పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది. దీంతో భారత్‌ని మొదటి ఆసియా కప్ ఛాంపియన్‌గా ప్రకటించారు. శ్రీలంక రెండో స్థానంలో నిలవగా, పాకిస్తాన్ తమ రెండు మ్యాచ్‌లలోనూ ఓడిపోయింది.

### 41 ఏళ్ల ప్రస్థానం..

1984 నుంచి 2025 వరకు ఆసియా కప్ చాలా అభివృద్ధి చెందింది. అప్పట్లో కేవలం మూడు జట్లతో ప్రారంభమైన టోర్నమెంట్, ఇప్పుడు ఎనిమిది జట్లు పాల్గొనే స్థాయికి ఎదిగింది. మొదట వన్డే ఫార్మాట్‌లో మాత్రమే జరిగిన ఈ టోర్నమెంట్, ఇప్పుడు వన్డే, టీ20 ఫార్మాట్లలో కూడా జరుగుతోంది. ఈసారి 2025 ఆసియా కప్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వనుంది. అయితే, భారత్-పాకిస్తాన్ మధ్య ఉన్న రాజకీయ ఉద్రిక్తతల కారణంగా, ఈ టోర్నమెంట్ యూఏఈలో నిర్వహించబడుతోంది. 2025 ఆసియా కప్‌లో భారత్, పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, యూఏఈ, ఒమన్, హాంగ్ కాంగ్ జట్లు పాల్గొంటున్నాయి.

# పాత రోల్స్ రాయిస్ కారులో ధోనీ షికారు..





**భారత మాజీ క్రికెట్ కెప్టెన్ ఎంఎస్ ధోనీ మరోసారి వార్తల్లో నిలిచాడు. ఈసారి ఆయన ఆటతో కాదు, తన అద్భుతమైన కార్ కలెక్షన్ కారణంగా. ఇటీవల ధోనీ జార?ండ్ రాజధాని రాంచీ వీధుల్లో తన వింటేజ్ రోల్స్-రాయ్ కారును డ్రైవ్ చేస్తూ కనిపించారు. ఈ కారును ఆయన తన ఫామ్‌హౌస్ నుంచి బయటకు తీసిన వెంటనే, అభిమానులందరి చూపులు దానిపైనే ఆగిపోయాయి.**

భారత క్రికెట్ టీమ్ మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ.. మైదానంలోనే కాదు, బయట కూడా ఎప్పుడూ వార్తల్లో ఉంటాడు. ఈసారి ఆయన తన అరుదైన కారుతో రోడ్డుపై కనిపించి అభిమానులను ఆశ్చర్యపరిచారు. రోల్స్ రాయిస్ వంటి వింటేజ్ కారులో ధోనీ షికారు చేస్తున్న వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియోలోని హైలైట్స్, ధోనీ కార్ల కలెక్షన్ గురించి మరిన్ని వివరాలు తెలుసుకుందాం.

### వింటేజ్ కారులో మహీ

భారత క్రికెట్ అభిమానులకి మహేంద్ర సింగ్ ధోనీ అంటే ఎంత ఇష్టమో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆయన క్రికెట్ ప్రపంచం నుంచి రిటైర్ అయినా కూడా, ఫ్యాన్స్ దృష్టి ఎప్పుడూ ఆయన మీదనే ఉంటుంది. ధోనీకి బైకులు, కార్లంటే ఉన్న ప్రేమ గురించి అందరికీ తెలిసిందే. తాజాగా, ధోనీ రాంచీలోని తన ఫామ్‌హౌస్ నుంచి అరుదైన రోల్స్ రాయిస్ కారుతో బయటకు వచ్చారు. ఈ కారు 1980ల నాటి వింటేజ్ రోల్స్ రాయిస్ సిల్వర్ వ్రైత్ %××%. ఇది చూడటానికి చాలా క్లాసిక్‌గా, రాజసం ఉట్టిపడేలా ఉంది.


ధోనీ తన రోల్స్ రాయిస్ కారులో బయటకు రాగానే రోడ్డుపై ఉన్న అభిమానులు ఆశ్చర్యపోయారు. ఈ అరుదైన కారును, తమ అభిమాన క్రికెటర్‌ను చూసి చాలా మంది ఆయన కారు వెనకాల పరుగులు తీశారు. కొందరు తమ మొబైల్ ఫోన్లలో వీడియోలు తీశారు. ఈ వీడియోలు ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. రోల్స్ రాయిస్ వంటి ఖరీదైన, అరుదైన కారును ధోనీ స్వయంగా నడపడం చూసి ఆయన అభిమానులు ఎంతగానో సంతోషిస్తున్నారు.

### ధోనీ అరుదైన కార్ల కలెక్షన్

ధోనీ గ్యారేజ్‌లో కేవలం ఈ రోల్స్ రాయిస్ మాత్రమే కాదు, ఎన్నో అరుదైన, ఖరీదైన కార్లు ఉన్నాయి. వాటిలో జీప్ గ్రాండ్ చెరోకీ ట్రాక్‌హాక్: భారతదేశంలో ఈ కారుని కొన్న మొదటి వ్యక్తి ధోనీనే. దీనికి 6.2-లీటర్ సూపర్చార్జ్ %ఎ%8 హెమీ ఇంజిన్ ఉంది. హమ్మర్ %న%2: ధోనీకి బాగా ఇష్టమైన కార్లలో హమ్మర్ %న%2 ఒకటి. చాలా సందర్భాల్లో ధోనీ ఈ కారులో రాంచీలో షికారు చేస్తూ కనిపించారు. ఇది భారీ ఆకారంతో రోడ్డుపై ప్రత్యేకంగా కనిపిస్తుంది. నిస్సాన్ జొంగా: ఇది ఒకప్పటి భారత సైన్యానికి చెందిన వాహనం. ధోనీ దీన్ని 2019లో కొనుగోలు చేసి, తనకి నచ్చినట్లు మార్పులు చేయించుకున్నారు. మెర్సిడెస్-బెంజ్ %+63 ాావీ+%: బాక్సీ డిజైన్‌తో కూడిన ఈ లగ్జరీ %ూఖఎ% ధోనీ కలెక్షన్‌లో మరొక అరుదైన కారు. ఫెరారీ 599 %+ుఉ%: ధోనీ కార్ల కలెక్షన్‌లో అత్యంత ఖరీదైనది ఫెరారీ.

# భారత్-పాక్ మ్యాచ్‌పై తొలిసారి నోరు విప్పిన బీసీసీఐ.. ఎందుకు బహిష్కరించడం లేదంటే..

**2025లో ప్రారంభం కానున్న ఆసియా కప్‌లో భారత్, పాకిస్తాన్ మధ్య జరగనున్న మ్యాచ్‌పై తీవ్ర చర్చ జరుగుతోంది. దేశవ్యాప్తంగా చాలా మంది ఈ మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే, ఈ విషయంలో భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) తొలిసారి స్పందించింది. పాకిస్తాన్‌తో ఎందుకు ఆడాల్సి వస్తుంది? మ్యాచ్ బాయ్‌కాట్ చేస్తే ఎలాంటి పరిణామాలు ఉంటాయి? అనే విషయాలపై బీసీసీఐ కార్యదర్శి దేవ్ జీత్ సైకియా కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ వివరాలు ఈ వార్తలో తెలుసుకుందాం.**




### పాకిస్తాన్‌తో ఎందుకు ఆడాలంటే..

ఆసియా కప్ 2025లో సెప్టెంబర్ 14న భారత్, పాకిస్తాన్ మధ్య మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేయాలని దేశవ్యాప్తంగా డిమాండ్లు వినిపిస్తున్నాయి. అయితే, బీసీసీఐ ఈ మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేయకూడదని నిర్ణయించుకుంది. ఈ నిర్ణయంపై తొలిసారిగా బీసీసీఐ కార్యదర్శి దేవ్ జీత్ సైకియా స్పందించారు. ఎన్డీటీవీతో మాట్లాడిన ఆయన, కేంద్ర ప్రభుత్వ క్రీడా విభాగం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. క్రీడలకు సంబంధించిన నిర్ణయాలు చాలా జాగ్రత్తగా, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తీసుకుంటారని ఆయన తెలిపారు. బహుళ-జట్ల టోర్నమెంట్‌లలో పాల్గొనడంపై కేంద్ర ప్రభుత్వ విధానాలకు కట్టుబడి ఉన్నామని ఆయన స్పష్టం చేశారు.

### బాయ్‌కాట్ చేస్తే నిషేధం పడే అవకాశం..

పాకిస్తాన్‌ను క్రికెట్ ప్రపంచం నుంచి పూర్తిగా బహిష్కరించడం ఎందుకు సాధ్యం కాదో దేవ్ జీత్ సైకియా వివరించారు. బహుళ-జట్ల టోర్నమెంట్‌లలో పాకిస్తాన్‌తో ఆడటానికి నిరాకరిస్తే, ఆసియా క్రికెట్ కౌన్సిల్ లేదా అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని ఆయన తెలిపారు. దీనివల్ల బీసీసీఐపై నిషేధం పడే అవకాశం ఉందని, ఇది యువ క్రీడాకారుల భవిష్యత్తుకు ఏ మాత్రం మంచిది కాదని ఆయన అభిప్రాయపడ్డారు. దేశంలో క్రీడల సమాఖ్యల ప్రయోజనాలను, ఆటగాళ్ల కెరీర్‌ను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం ఈ విధానాన్ని రూపొందించిందని ఆయన చెప్పారు.

తెలుగురాష్ట్రం దినపత్రిక

## ఆయన నా ఫోటో సెలక్ట్ చేసి ఉండకపోతే
# ఇక్కడ ఉండేవాడ్ని కాదు : తేజ సజ్జా



హైదరాబాద్ : " ఆరోజు ఆయన నా ఫోటో సెలక్ట్ చేసి ఉండకపోతే ఈరోజు ఇక్కడ ఉండేవాడిని కాదు " అని తేజ సజ్జా గుర్తు చేసుకున్నారు. సూపర్ యోధుడిగా కనిపించేందుకు తేజ సజ్జా సిద్ధమయ్యారు. కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో తేజ ప్రధాన పాత్రలో నటించిన 'మిరాయ్' సెప్టెంబర్ 12న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో వరుస ఇంటర్వ్యూలతో తేజ సందడి చేస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ గురించి పలు విషయాలను పంచుకున్నారు. " నేను చిన్నప్పుడు చాలా గొప్ప వ్యక్తుల మధ్య పెరిగాను. చిరంజీవి ఎప్పుడూ నన్ను సొంత పిల్లాడిలా చూసుకున్నారు. అందుకే ఆయనంటే నాకు అపారమైన గౌరవం. ఆయనకు ఉన్న టెన్షన్స్‌లోనూ సెట్‌లో ఉన్నవారి బాగోగులు చూస్తారు. 'హనుమాన్' చూశాక నాకు ఫోన్ చేసి సుమారు 20 నిమిషాలు మాట్లాడారు. భవిష్యత్తులో ఎలా ఉండాలో సలహాలు ఇచ్చారు. 'చూడాలని ఉంది' సినిమా చైల్డ్ ఆర్టిస్ట్‌ల కోసం వంద ఫొటోలు వచ్చాయి. వాటిలో నుంచి చిరంజీవి నన్ను సెలెక్ట్ చేశారు. ఆరోజు ఆయన నా ఫొటో సెలక్ట్ చేసి ఉండకపోతే ఈరోజు ఇక్కడ ఉండేవాడిని కాదు. అలా నా కెరీర్ ప్రారంభమైంది. మాకు సినీ నేపథ్యం లేకపోవడంతో పెద్దయ్యాక హీరో అవుతానంటే ఇంట్లో వాళ్లు చాలా భయపడ్డారు. నేను పట్టుదలతో వచ్చాను. 'ఓ బేబీ' సినిమా సమయంలో సమంత చాలా సపోర్ట్ చేశారు. ఆ సినిమా ప్రచారానికి కూడా నన్నే పంపేవారు. నా గురించి అందరికీ తెలియాలి అని వెళ్లిన ప్రతిచోట చెప్పేవారు. నేను హీరోగా ఇండస్ట్రీకి వచ్చినప్పుడు ఎన్నో కష్టాలు పడ్డాను. అవమానాలు, తిరస్కరణలు, మోసాలు అన్నీ చూశాను. అన్ని ఒడుదొడుకులు చూశాను కాబట్టే నాపై నాకు నమ్మకం పెరిగింది. ఏ రంగంలోనైనా కష్టాలు ఉంటాయి. నన్ను మోసం చేసిన వాళ్లలో చాలామంది పెద్ద మనుషులు ఉన్నారు. ఒకసారి స్టార్ దర్శకుడు నాకు కథ చెప్పి షఉటింగ్ ప్రారంభించారు. 15 రోజులు చిత్రీకరణ జరిగింది. ఒకరోజు హఠాత్తుగా ఆ సెట్స్‌కు మరో హీరో వచ్చాడు. ఆ సినిమాలో అతడు హీరో అని నాకు అప్పుడు అర్థమైంది. నాకు కథ చెప్పడం కంటే ముందే ఆ హీరోకు కథ చెప్పారు. అతడికి సీన్స్ చూపించడం కోసం నాతో మాక్ షఉట్ చేశారని తర్వాత తెలిసింది " అని చెప్పారు.

## ఆ వార్తలే నిజం.. ఒకే స్క్రీన్‌పై స్టార్ హీరోలు.. ఫ్యాన్స్‌కి పండగే



వెండితెరపై కొన్ని కాంబినేషన్‌లో సినిమాలు చూడాలని ప్రేక్షకులు ఎంతగానో కోరుకుంటారు. ముఖ్యంగా తాము అభిమానించే ఇద్దరు స్టార్ హీరోలు కలిసి ఒకే సినిమా చేయాలని ప్రతీ అభిమానికి ఉంటుంది. ఇద్దరు స్టార్‌ల కాంబోలో సినిమా వస్తే ఇక ఫ్యాన్స్ రచ్చరచ్చ చేస్తారు. అలాంటి సినిమా ఒకటి త్వరలో వెండితెరపై సందడి చేయనుంది. అది కూడా మామూలు హీరోలతో కాదు. సూపర్‌స్టార్ రజనీకాంత్, యూనివర్సల్ హీరో కమల్ హాసన్‌లు కలిసి ఓ సినిమా చేయనున్నారు. వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా వస్తుందని చాలాకాలంగా వార్తలు వస్తున్నాయి. అయితే ఈ వార్తలు నిజమయ్యాయి. త్వరలోనే రజనీకాంత్‌తో కలిసి సినిమా చేస్తున్నానని కమల్‌హాసన్ అధికారికంగా ప్రకటించారు. ఇటీవల కమల్ సైమా అవార్డ్స్ ఫంక్షన్‌కు హాజరయ్యారు. ఈ సందర్భంగా రజనీతో సినిమాను ప్రకటించారు. "ప్రేక్షకుల సంతోషమే మాకు ముఖ్యం. మేమిద్దరం కలిసి నటించాలని చాలా కాలంగా ప్రయత్నిస్తున్నాం. కానీ ఇన్నాళ్లు అది కుదరలేదు. త్వరలోనే మేమిద్దరం కలిసి మీ ముందుకు రాబోతున్నాం. ఆ సినిమా మిమ్మల్ని సర్‌ప్రైజ్ చేస్తుంది" అని కమల్ అన్నారు. దీంతో ఇద్దరు స్టార్లు కలిసి సినిమా చేస్తున్నారని స్పష్టత వచ్చింది. 1979లో వచ్చిన అల్లాయుద్దీన్ అద్భుత దీపం సినిమాలో వీరిద్దరు కలిసి నటించారు. ఆ తర్వాత కూడా కొన్ని సినిమాల్లో వీరిద్దరు కలిసి ప్రత్యేక పాత్రల్లో కనిపించారు. ఇక కమల్ నటించిన మూడు సినిమాల్లో రజనీ గెస్ట్ పాత్రలో అలరించారు. ఇప్పుడు 46 ఏళ్ల తర్వాత ఇద్దరు కలిసి ఓ సినిమా చేస్తుండటంతో ఫ్యాన్స్ ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. అయితే ఈ సినిమాక సంబంధించిన వివరాలను మాత్రం కమల్ బయటపెట్టలేదు. మరోవైపు లోకేశ్ కనకరాజ్ దర్శకత్వం కమల్, రజనీలు కలిసి నటిస్తున్నారని పుకార్లు ఉన్నాయి.



# బ్యాగులో మల్లెపూలు ..

## సినీనటికి రూ.1.14 లక్షల జరిమానా ..!

ఆస్ట్రేలియా : ఓ సినీనటి తన బ్యాగులో మల్లెపూలు తీసుకెళ్లారు.. వాటిని చూసిన ఆస్ట్రేలియా ఎయిర్‌పోర్టు అధికారులు ఏకంగా ఆమెకు రూ.1.14 లక్షల జరిమానా విధించారు..!

**అసలేం జరిగిందంటే శా.**

మలయాళ సినీ పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సినీనటి నవ్య నాయర్. ఆస్ట్రేలియాలోని మలయాళీ అసోసియేషన్ ఆఫ్ విక్టోరియా ఓనం వేడుకలను నిర్వహించింది. ఈ వేడకల్లో పాల్గొనడానికి నవ్య నాయర్ ఆస్ట్రేలియాకు వెళ్లారు. మెల్‌బోర్న్ ఎయిర్‌పోర్టులో దిగిన సమయంలో ఆమె బ్యాగ్‌లో 15 సెంటీ మీటర్ల మల్లెపూల మాల ఒకటి కనిపించింది. దీంతో మెల్‌బోర్న్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ అధికారులు ఆమెను అక్కడే ఆపి, మల్లెపూలు తీసుకెళ్లినందుకు ఏకంగా రూ.1.14 లక్షల ఫైన్ విధించారు.

**తెలియకుండా చేసిన తప్పు : నవ్య నాయర్**

" నేను ఆస్ట్రేలియాకు రాకముందు నా కోసం మా నాన్న మల్లెపూలు తీసుకువచ్చారు. వాటిని రెండు భాగాలుగా చేసి.. ఒక భాగం కొచ్చి నుండి సింగపూర్‌కు వెళ్లేటప్పుడు నా తలలో పెట్టుకున్నాను. ఎందుకంటే నేను అక్కడికి చేరుకునే సమయానికి మల్లెపూలు వాడిపోతాయి. సింగపూర్ నుంచి తరువాతి ప్రయాణంలో మిగిలిన పూలు పెట్టుకోవచ్చని, వాటిని హ్యాండ్ బ్యాగ్‌లో ఉంచుకున్నాను. అయితే నేను చేసింది చట్ట విరుద్ధం. ఇది నేను తెలియకుండా చేసిన తప్పు. అజ్ఞానం క్షమించబడదు. 15 సెంమీ మల్లె మాలను తెచ్చినందుకు, ఎయిర్‌పోర్ట్ అధికారులు రూ.1.14 లక్షలు జరిమానా చెల్లించాలని అడిగారు. అయితే అది ఉద్దేశపూర్వకంగా చేయలేదు. ఈ జరిమానాను 28 రోజుల్లోపు చెల్లించాలని వారు నాకు చెప్పారు " అని నవ్య అక్కడ జరిగిన బహిరంగ కార్యక్రమంలో వెల్లడించారు. ఈ వ్యవహారం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

## ఒజి' కోసం పెద్ద ప్లాన్ వేసిన తమన్.. లేటెస్ట్ అప్‌డేట్



పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ నటిస్తున్న లేటెస్ట్ చిత్రం 'ఒజి'. సెప్టెంబర్ 25వ తేదీన ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ అప్‌డేట్‌లతో ఫ్యాన్స్‌ని ఖుషీ చేస్తున్నారు. వచ్చిన ప్రతీ అప్‌డేట్ సినిమాపై అంచనాలు మరింత పెంచుతోంది. తాజాగా మ్యూజిక్ డైరెక్టర్ తమన్ సినిమా ఓ అప్‌డేట్‌తో సినిమాపై మరో అద్భుతమైన అప్‌డేట్ ఇచ్చారు. ఇప్పటికే ఈ సినిమా కోసం జపాన్ వాయిద్య పరికరం కోటోను ఉపయోగించి బిజిఎం క్రియేట్ చేశారు థమన్. తాజాగా ఈ సినిమా కోసం తమన్ క్రేజీ ప్లాన్ వేశారు. లండన్‌లోని అబ్బే రోడ్‌లోని ఓ మ్యూజికల్ స్టూడియోలో సినిమా బిజిఎంను రికార్డు చేస్తున్నామని తమన్ సోషల్‌మీడియాలో పోస్ట్ చేశారు. అది కూడా ఏకంగా 117 మంది సంగీత కళాకారులతో ఈ రికార్డింగ్ చేస్తున్నారు. బిజిఎం అద్భుతంగా వచ్చిందని తమన్ వెల్లడించారు. ఇక సినిమా విషయానికొస్తే.. గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా రూపొందింది. సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో ప్రతినాయకుడి పాత్రలో ఇమ్రాన్ హష్మీ నటిస్తున్నారు. ప్రియాంక మోహన్ ఈ సినిమాలో హీరోయిన్‌గా నటించగా.. అర్జున్ దాస్, శ్రియా రెడ్డి, ప్రకాశ్ రాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.

## అల్లు కనకరత్నం పెద్దకర్మ కార్యక్రమానికి
# హాజరైన పవన్ కల్యాణ్, అకీరా...

**ఇటీవల కన్ను మూసిన అల్లు అరవింద్ తల్లి కనకరత్నమ్మ**

**హైదరాబాదులో పెద్దకర్మ కార్యక్రమం**

**ఆమె చిత్రపటానికి నివాళులర్పించిన పవన్ కల్యాణ్, అకీరా నందన్**



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తన కుమారుడు అకీరా నందన్‌తో కలిసి అల్లు కనకరత్నమ్మ పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రముఖ సినీ నిర్మాత అల్లు అరవింద్ మాతృమూర్తి, మెగాస్టార్ చిరంజీవి అత్తగారైన అల్లు కనకరత్నమ్మ ఇటీవల కన్నుమూసిన సంగతి తెలిసిందే. ప్రఖ్యాత హాస్యనటుడు అల్లు రామలింగయ్య అర్ధాంగి కనకరత్నమ్మ (94) వృద్ధాప్య సమస్యల కారణంగా కొన్ని రోజుల కిందట తుదిశ్వాస విడిచారు. ఆమె అంత్యక్రియలను కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో హైదరాబాద్ శివారులోని కోకాపేటలో నిర్వహించారు. ఈ నేపథ్యంలో, హైదరాబాదులో దశ దిన కర్మకాండలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పవన్ కల్యాణ్ తనయుడు అకీరాతో కలిసి హాజరయ్యారు. కనకరత్నమ్మ చిత్రపటం వద్ద పుష్పాలు ఉంచి నివాళులర్పించారు. అనంతరం అల్లు అరవింద్‌తో పాటు ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాజకీయంగా ఎంత బిజీగా ఉన్నప్పటికీ, కుటుంబ కార్యక్రమానికి పవన్ కల్యాణ్ హాజరుకావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇక, అకీరాను ఇతర కుటుంబ సభ్యులు ఎంతో ఆప్యాయంగా పలకరించడం చూడొచ్చు.

# ఈ సినిమా జర్నీ
# నాకు ఎంతో ప్రత్యేకం

- 'తెలుసు కదా' సినిమాపై రాశి ఖన్నా భావోద్వేగ పోస్ట్
- యంగ్ హీరో సిద్ధు జొన్నలగడ్డ, రాశి ఖన్నా కొత్త చిత్రం 'తెలుసు కదా'
- అక్టోబర్ 17న ప్రేక్షకుల ముందుకు వస్తున్న చిత్రం



యంగ్ హీరో సిద్ధు జొన్నలగడ్డ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'తెలుసు కదా' షఉటింగ్ చివరి అంకానికి చేరుకుంది. ఈ సినిమాలో నటిస్తున్న హీరోయిన్ రాశి ఖన్నా తన పాత్రకు సంబంధించిన చిత్రీకరణను తాజాగా పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా సినిమాతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ఆమె సోషల్ మీడియాలో ఒక భావోద్వేగ పోస్ట్ పంచుకున్నారు. "కెమెరాలు ఆగిపోయిన తర్వాత కూడా కొన్ని కథలు గుర్తుండిపోతాయి. 'తెలుసు కదా' అలాంటి కథే. ఈ సినిమా ప్రయాణం నాకు ఎంతో ప్రత్యేకం. ఈ జర్నీలో నాతో ఉన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. మేం సృష్టించిన ఈ ప్రపంచంలోకి మీరు అడుగుపెట్టే రోజు కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను" అని రాశి ఖన్నా తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఆమె పోస్ట్‌తో సినిమాపై ప్రేక్షకుల్లో మరింత ఆసక్తి నెలకొంది. ప్రముఖ స్టైలిస్ట్ నీరజా కోన ఈ చిత్రంతో దర్శకురాలిగా పరిచయం అవుతుండటం విశేషం. సిద్ధు సరసన రాశి ఖన్నాతో పాటు శ్రీనిధి శెట్టి కూడా మరో కథానాయికగా నటిస్తున్నారు. రొమాంటిక్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే దాదాపు షఉటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలున్నాయి. భావోద్వేగాలకు పెద్దపీట వేస్తూ రూపొందుతున్న ఈ చిత్రాన్ని దీపావళి కానుకగా అక్టోబర్ 17న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339